విశాలాంధ్ర దిన పత్రిక
చందా వివరాలు 16 పైసలు

	విశాలాంధ్రద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 4-88	రు 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 55301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704378

లక్షలాదులు ఉపయోగించు
సంజీవగుడు
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
నరముల బలవృద్ధి టానిక్
ఆరోగ్యమును వృద్ధిపరచును

సంపుటి 23 సంచిక 343 | విజయవాడ 13-3-74 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

ఇదీలోకం



"ఒక విధంగా మనమంతా యోగులమే గురూ. కల్తీ సరకులు తిన్నా పాపం కలుషితమైన గాలిని పీల్చినా చచ్చిపోం నల్లులు దోమలు పీడించినా నిద్రపోగలం తిండిలేకపోయినా బ్రతగ్గలుగుతున్నాం"

మైనస్‌మార్కుల పద్ధతి అమలులో లేదు

రిజిస్ట్రారు ప్రకటన

విశాఖపట్నం, మార్చి 12

ఆంధ్ర కళాశాలల విద్యార్థులు విరసిస్తున్న "మైనస్ మార్కుల పద్ధతి" తమ అమలులో లేదని ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ ఎం గోపాలకృష్ణారెడ్డి నేడిక్కడ పునరుద్ఘాటించారు

సరైన సమాధానాలివ్వని విద్యార్థులెవ్వరికీ మార్కులు తీసివెయ్యలేదు, తీసివేయబోము సరైన సమాధానాలతో విద్యార్థి న్యాయంగా సాధించుకున్న మార్కులనుండి ఏమీ తీసివేయలేదు" అని ఆయన ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు.

విద్యార్థుల సమాధానాలు పరిమితులను మించినప్పటికీ, ఆ అంశంగల సమాధానం [illegible] మార్కులు ఇవ్వాల్సిందిగా ఎగ్జామినర్లకు ఆదేశాలిచ్చామన్నారు చిత్తు సమాధానం రాయలేదని మార్కులు కోతపెట్టబడవన్నారు.

బి. ఎ, బి ఎస్ సి బి కాం. డిగ్రీ కోర్సుల సమాధానపత్రాలు దిద్దేప్పుడు పై సమస్యలు తలెత్తాయి

నామినేషన్ల స్క్రూటినీ పూర్తి

హైదరాబాద్ మార్చి 12

రాజ్యసభకు పోటీ చేసేందుకు విన్న చేసిన తొమ్మిది నామినేషన్లు సక్రమంగా వున్నాయని స్క్రూటినీ అనంతరం ప్రకటించారు

యూనస్‌సలీం అభ్యర్థికి నామినేషన్లకు సంబంధించి లేవనెత్తిన అభ్యంతరాలను త్రోసిపుచ్చటం జరిగిందని లెజిస్లేచర్ సెక్రటేరియట్ సెక్రటరీ శ్రీ ఎ శంకర్‌రెడ్డి చెప్పారు

$2\frac{1}{2}$ లక్షల టన్నుల ఎరువుల సరఫరాకు పోలెండ్ సంసిద్ధత

న్యూఢిల్లీ, మార్చి 12

భారతదేశానికి పోలెండు యీ సంవత్సరంలోనే 246 వేల టన్నుల ఎరువులు సరఫరా చేస్తుంది

వీటిలో 2 లక్షల టన్నులు యూరియా 30 వేల టన్నులు పాస్ఫేట్ ఎరువులు 16 వేలటన్నులు ఎల్పిరు సరఫరా చేస్తుంది

భారత దేశంలో పర్యటన జరుపుతున్న పోలెండు విదేశాంగ మంత్రి స్టెఫాన్ ఓల్స్‌జోవ్‌స్కీ, భారత ప్రణాళికా మంత్రి శ్రీ డి పి ధర్‌ను కలుసుకుని తెలియజేశారు

భారత్ పోలెండుల మధ్య ఆర్థిక సంబంధాల ప్రగతిని గురించి ఉభయ దేశాల మధ్య వివిధ రంగాలలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్థిక సహకారాన్ని పటిష్ఠవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపైన ఉభయులు చర్చించారు

స్టెఫాన్‌తో స్వరణ్‌సింగ్ చర్చలు

న్యూఢిల్లీ మార్చి 12

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ పోలెండ్ విదేశాంగమంత్రి స్టెఫాన్ ఓల్స్‌జోవ్‌స్కీతో రెండవదఫా చర్చలు జరిపారు

శ్రీ స్వరణ్‌సింగ్ ఆయనకు ఉపఖండ పరిస్థితులను వివరించారు.

సోవియట్‌కు మైకా ఎగుమతి ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ మార్చి 12

రు. 6 కోట్ల విలువచేసే మైకాను సోవియట్ యూనియన్‌కు ఎగుమతి చేసే ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి

ఒప్పందం ప్రకారం మైకా ఎగుమతి ఏప్రిల్‌లో ప్రారంభమయి, అక్టోబర్‌లో పూర్తి అవుతుంది

ఒప్పందంపై సోవియట్ వాణిజ్య ప్రతినిధి యస్ జి పోస్ట్నోవ్ భారత్ తరపున ఎగుమతుల డైరెక్టర్ శ్రీ సి. ఆర్. దాస్ సంతకం చేశారు

బ్రిటన్‌లో అత్యవసర పరిస్థితి రద్దు

లండన్ మార్చి 12

గత నవంబర్‌లో ప్రకటించిన అత్యవసర పరిస్థితిని లేబర్‌పార్టీ ప్రభుత్వం నేడు ఎత్తివేసిందని టాస్ వార్తాసంస్థ తెలిపింది

ఇంధన సంక్షోభం ఫలితంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు

తె. ప్ర. స. నుండి పురుషోత్తమరావు బహిష్కరణ

హైదరాబాద్ మార్చి 12

రాష్ట్ర శాసనసభలో తమకున్న ఏకైక సభ్యుడు శ్రీ టి పురుషోత్తమరావును తెలంగాణా ప్రజాసమితి బహిష్కరించింది

ఆయన తెలంగాణా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు యీ బహిష్కరణ జరిగింది ఆదివారం ఇక్కడ సమావేశమైన ప్రజాసమితి కార్యవర్గం యీ నిర్ణయం తీసుకున్నదని అధ్యక్షులు శ్రీ బి సత్యనారాయణరెడ్డి నేడు ప్రకటించారు

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకై కార్యవర్గం డిమాండు చేసిందని ఆయన పత్రికలవారికి చెప్పారు, తెలంగాణా ప్రణాళికాభివృద్ధి కమిటీవల్ల ప్రయోజనం లేదన్నారు

"టాకా" విలువను తగ్గించబోము

బంగ్లా ఆర్థికమంత్రి ప్రకటన

ఢాకా మార్చి 12

అంతర్జాతీయ ద్రవ్యనిధి సిఫారసు చేసిన విధంగా "టాకా" విలువను తగ్గించటానికి తమ ప్రభుత్వం సుముఖంగా లేదని బంగ్లాదేశ్ ఆర్థిక మంత్రి తాజుద్దీన్ అహమ్మద్ నేడిక్కడ తెలియజేశారు

గత వారం బంగ్లాదేశ్‌ను సందర్శించిన అంతర్జాతీయ ద్రవ్యనిధిబృందం టాకా మారకం రేటును తగ్గించాలని బంగ్లా దేశ్ ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు లండన్ పత్రిక ఒకటి ప్రచురించినవార్తపై ఆయన వ్యాఖ్యానిస్తూ పై విధంగా తెలియజేశారు

ద్రవ్య పరిస్థితిని మెరుగుపరచటానికి స్వదేశీ విదేశీ ఆర్థిక నిపుణులతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నదని అన్నారు

కేంద్ర పెన్షన్‌దార్లకు తాత్కాలికభృతి కేటాయింపు

రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12

రిటైరైన కేంద్ర ప్రభుత్వోద్యోగులకు (1973 జనవరి 1 వ తేదీకి ముందు రిటైరయినవారికి) రు 15 నుండి 35 ల వరకు తాత్కాలిక సహాయాన్ని నేడు ప్రభుత్వం ప్రకటించింది

మూడో వేతన సంఘ సిఫార్సుల మేరకు ప్రభుత్వం తాత్కాలిక సహాయాన్ని మంజూరు చేసింది

1973 జనవరి 1 వ తేదీనుండి అమలు లోకి వచ్చే యీ తాత్కాలిక సహాయం యీ విధంగా వుంది

రు 80 నుండి 200 పెన్షన్ తీసుకొనే వారికి రు. 21 రు 210 నుండి 499 వరకు రు. 25, రు 500 పైబడి పెన్షన్ తీసుకొనే వారికి రు 35 తాత్కాలిక సహాయం యివ్వబడుతుంది

వేతన సంఘం సిఫార్సుల మేరకు 216 పాయింట్లకు 1973 ఆగస్టు 1 వ తేదీ నుండి ఇవ్వాల్సి వుంది 222 పాయింట్లకు 1974 జనవరి 1 వ తేదీకి చెల్లించాల్సి వుంది.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె ఆర్ గణేష్ తెలియచేస్తూ ప్రభుత్వం తీసుకొన్న ఈచర్య వెన్నకో తగిందని, ఇందువలన ప్రభుత్వానికి సంవత్సరానికి అదనంగా 19.92 కోట్లు వ్యయమవుతుందని తెల్పారు.

వేతనసంఘ సిఫార్సులు హర్షనీయమైనవని, అయితేపెన్షనర్ల కనీస అవసరాలు తీరుటకు వీలుగా వేతనసంఘ స్కేళ్ళ ప్రాతిపదికగా పెన్షన్ రివిజన్ చేయడం జరుగుతుందా అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు

కొద్ది తాత్కాలిక సహాయం ఇవ్వడానికి బదులు పెరిగిన ధరల దృష్ట్యా పెన్షన్ రేట్లు పెంచాలని శ్రీ ఎన్ జి గోరే కోరారు

ప్రభుత్వం పెన్షన్‌లో తాత్కాలిక పెంపు చేయడంతోపాటు తాత్కాలిక సహాయాన్ని కూడామంజూరు చేసిందని దీనితోకనీసపెన్షన్ రు 40 నుండి 55 కు పెరుగుతుందని మంత్రి శ్రీ గణేష్ తెల్పారు

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగ దేశవ్యాప్తంగ ఐక్య పోరాటం

కమ్యూనిస్టుపార్టీ చొరవ తీసుకుంటుందని శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11

ప్రస్తుత ధరల పెరుగుదలను అరికట్టడానికి ఆర్థిక రంగంలో ప్రభుత్వ తిరోగమనాన్ని నిలుపుచేయడానికి దేశవ్యాప్తంగా సమైక్య పోరాటాన్ని నిర్వహించడంలో భారత కమ్యూనిస్టుపార్టీ చొరవతీసుకుంటుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు

మార్చి 6 వ తేదీనుంచి 9 వ తేదీవరకు జరిగిన కేంద్ర కార్యవర్గం సమావేశ తీర్మానాన్ని ఆయన పత్రికలకు విడుదల చేశారు

ధరల పెరుగుదల వ్యతిరేక ఆందోళనా ఉద్యమానికి ఒక నిర్దిష్ట రూపం యివ్వటానికి పార్టీ జాతీయ మండలి యీ మాసాంతంలో సమావేశం కానున్నదని ఆయన తెలియజేశారు

ధరల పెరుగుదల వ్యతిరేక ఉద్యమంలో ఆహారధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం (క్రమానుగత లెవీ విధానం ద్వారా మిగులు ధాన్యం సేకరణ [illegible]) పప్పులూ నూనెలతోపాటు [illegible] వస్త్రాలు అగ్గిపెట్టెలు మందులు వంటి నిత్యావసరవస్తువులను ప్రభుత్వం [illegible] ద్వారా పంపిణీ చేయడం ప్రధాన విధానాలుగా ఉంటాయి సమైక్య పోరాటంజరగనిదె ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం సాధ్యంకాదని శ్రీ రాజేశ్వరావు అన్నారు

ప్రభుత్వ లొంగుబాటు

ఆర్థిక రంగంలో అభివృద్ధినిరోధకులు స్వార్థపరశక్తులకు ప్రభుత్వం లొంగిపోతున్న కారణంగా రానున్న కాలం అగమ్యగోచరంగా ఉండబోతున్నదని ఆయన చెప్పారు దేశంలో సంక్షోభ పరిస్థితి ముంచుకొస్తున్నది ప్రజల అసంతృప్తి తారాస్థాయికి చేరుకున్నదని ఆయన అన్నారు

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారు [illegible] పోరాటాలు, గుజరాత్ ఆందోళన

(మిగతా 4 వ పేజీలో)

నూనె అన్వేషణపై మంత్రి వివరణ

లోక్‌సభలో

న్యూఢిల్లీ, మార్చి 12

దేశంలో నూనె అన్వేషణకుగాను కొన్ని విదేశ సంస్థలతో ప్రస్తుతం కొనసాగుతున్న చర్చల వివరాలను తెలియజేయటానికి పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ డి కె బారువా నేడు లోక్‌సభలో తిరస్కరించారు

అయితే బొంబాయివద్ద సముద్రగర్భంలో [illegible] కార్యక్రమాన్ని నూనె సహజవాయువుల కమిషన్‌కు మాత్రమే అప్పజెప్పటం జరిగిందని తెలిపారు

బొంబాయివద్ద సముద్ర గర్భంలో గత నెలలో త్రవ్విన బావిలో నూనె లభించిన విషయంపై పలు ప్రశ్నలకు సమాధానం చెబుతూ వాణిజ్యపరంగా నూనె వనరులను అంచనా వేయటానికి ముందు ఆ ప్రాంతంలో మరో ఎనిమిది బావులను త్రవ్వవలసి వుంటుందని చెప్పారు

డ్రిల్లింగ్ కార్యకలాపాల సందర్భంగా ఎన్ని గ్యాసు పొరలు బయల్పడ్డాయని అన్నారు ఇప్పటికి 1017 మీటర్ల లోతు వరకు బావిని త్రవ్వడంజరిగిందని అన్నారు

సముద్రగర్భంలో నూనె అన్వేషణ అత్యంత ప్రాధాన్యత వహిస్తున్న దృష్ట్యా సాగర్ సామ్రాట్ వంటి మరో డ్రిల్లింగ్ ప్లాట్‌ఫారాన్ని కొనుగోలు చేయటంగాని, అద్దెకు తీసుకోవటంగాని అవసరమని అన్నారు ఈవిషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు

సాగర్ సామ్రాట్ వంటి సంచార ప్లాట్‌ఫాంను దేశంలో నిర్మించటం ప్రస్తుతం సాధ్యం కాదని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

కొమిల్లా వద్ద రైలు ప్రమాదంలో ఏడుగురు మృతి

ఢాకా మార్చి 12

నేడు ఉదయం కొమిల్లావద్ద జరిగిన రైలు ప్రమాదంలో ఏడుగురు మరణించారు 20 మంది గాయపడ్డారు

కొమిల్లా స్టేషన్‌వద్ద చిటగాంగ్ మెయిల్ ఇంజన్ మూడు బోగీలు పట్టాలు తప్పాయి

తమిళనాడు రవాణామంత్రి రాజీనామా?

మద్రాసు మార్చి 12

తమిళనాడు నుంచి రాజ్యసభకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయటంలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో విభేదాలు ఏర్పడినందువల్ల రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ ఎస్ రామచంద్రన్ రాజీనామా చేసినట్లు తెలియవచ్చింది

శ్రీ కరుణానిధి శ్రీ రామచంద్రన్ నేడు శాసనసభకు హాజరుకాలేదు

ఈ సమస్యను నేడు శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశ్నించగా అధికార పక్షంనుండి సమాచారం లభించలేదు

రాజ్యసభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఎంపికపై పునరాలోచన ప్రారంభమైందని డి యం కె ప్రధాన కార్యదర్శి విద్యామంత్రి అయిన శ్రీ నెడుంచెళియన్ సూచనప్రాయంగా తెలిపారు

పార్టీ అభ్యర్థులపేర్లు గురువారం ప్రకటించబడతాయని ఆయన చెప్పారు

విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా

న్యూఢిల్లీ మార్చి 12

దేశంలోని వివిధ విద్యుత్ కేంద్రాలకు అవసరమైనంత మేరకు బొగ్గు సరఫరాను కొనసాగించటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జలవిద్యుత్‌శాఖ మంత్రి శ్రీ కె సి పంత్ నేడు లోక్‌సభలో తెలియజేశారు

బొగ్గుకొరత కారణంగా దేశంలోని ఏ ఒక్క విద్యుత్ కేంద్రాన్నికూడా మూసివేయలేదని సభ్యుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు అయితే ఒకటి రెండు రోజులకు సరిపడే విధంగా విద్యుత్ కేంద్రాలవద్ద బొగ్గు నిల్వలు తగ్గిపోయిన మాట వాస్తవమేనని అన్నారు.

హింసాయుత ఘటనలు

మిజోరామ్‌లో యిటీవల హింసాయుత ఘటనలు పెరిగాయని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్ధా తెలియజేశారు

మిజోరాంలోని కొంతమంది దుండగులు దౌర్జన్యచర్యలకు పాల్పడుతున్నారని కల్లోల పరిస్థితులను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు

మిజోరామ్‌కు లెఫ్టినెంట్ గవర్నర్‌పై యిటీవల జరిగిన దాడిపై కాంగ్రెస్ సభ్యులు శ్రీచౌదరి ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ మిజోరామ్ ప్రభుత్వం పరిస్థితిని ఎదుర్కొనగలదని మంత్రి చెప్పారు

కేంద్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గమనిస్తున్నదని ఈ విషయంపై బంగ్లాదేశ్ [illegible] సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు

1972 లో ఎనిమిది హింసాయుత ఘటనలు జరుగగా 1973 లో 19 జరిగాయని చెప్పారు

మిజోరామ్‌లో వేర్పాటువాదోరణులను ఏ ఐ ఏ రెచ్చగొట్టిందా అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించగా ఆ విషయాన్ని ధృవీకరించే స్థితిలో లేనని మంత్రి అన్నారు ప్రస్తుతం పరిస్థితి అదుపులో వుందని తెలిపారు

జాతీయ జలవనరులమండలి

జాతీయ జలవనరుల మండలిని ఏర్పాటు చేసి దాని ద్వారా నదీజలాల వివాదాలను పరిష్కరించుకోవాలన్న ప్రతిపాదనకు సాధారణ తోడ్పాటు లభించిందని జల విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ కె సి పంత్ లోక్‌సభలో తెలిపారు

ప్రధాని విచారం

మొరార్జీ నిరశనపట్ల

న్యూఢిల్లీ, మార్చి 12

సిండికేట్ నాయకులు శ్రీ మొరార్జీదేశాయ్ ప్రారంభించిన నిరవధిక నిరశనంపట్ల ప్రధాని శ్రీమతి గాంధి విచారం వ్యక్తం చేశారు

నిన్న నిరశనం ప్రారంభిస్తూ మొరార్జీ తనకు పంపిన టెలిగ్రాంపై వ్యాఖ్యానిస్తూ ఆమె పై విధంగా విచారం తెలిపారు

గుజరాత్ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి సృష్టించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు

ఒకినావాలో విమానం మళ్ళింపుదారు అరెస్ట్

టోక్యో మార్చి 12

ఒకినావా దీవిలో నహా విమానాశ్రయంలో జపాన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ 747 జెట్ మళ్ళింపుదారుని పోలీసులు అరెస్ట్ చేశారు

(తొలివార్తలు లోపల పేజీలో)

హిందూ మహాసముద్రంలో అమెరికానౌకల ఉనికి

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 12

హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకా దళం ఉనికి పట్ల భారతదేశం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది

అమెరికా నౌకాదళం వునికివల్ల భారత్ భద్రతకు ఏర్పడిన ప్రమాదంవల్ల లోక్‌సభలో సభ్యులు వెల్లడించిన ఆందోళనలో పాలు పంచుకుంటున్నానని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు

బలంపై శక్తివంతమైన నౌకాబలాలతోపాటు తీరప్రాంత దేశాల మధ్య చర్చలకు భారతదేశం సుముఖంగా వుందని అన్నారు దీనివల్ల హిందూమహాసముద్రంలో నౌకా స్థావరాల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఏదో ఒకమైన ఒప్పందం సాధ్యం కావచ్చునని భారతదేశం భావిస్తున్నదని అన్నారు

హిందూ మహాసముద్రంలోకి కిట్టిహాక్ అను పేరుగల అణ్వాయుధ నౌకను పంపుతూ అమెరికా ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వుపై కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ సి కె చంద్రప్పన్ మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ జ్యోతిర్మయ బాసు ఇండిపెండెంటు సభ్యులు శ్రీ రావ్ బీరేంద్ర సింగులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానం చెబుతూ హిందూ మహా సముద్రంలో సైనిక స్థావరాల ఏర్పాటుకు భారత వ్యతిరేకతను పునరుద్ఘాటించారు

మడగాస్కర్ మారిషస్ ఇరాక్ ప్రాంతాల్లో సోవియట్ యూనియన్‌కు నౌకా స్థావరాలు లేవని అమెరికా చర్యలను సమర్థించడానికి పశ్చిమ దేశాలు అలా దుష్ప్రచారం కొనసాగిస్తున్నాయని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు

డీగోగార్షియా దీవుల్లో సైనిక స్థావరాలకు వ్యతిరేకంగా తీరప్రాంత దేశాల అభిప్రాయాన్ని సమీకరిస్తామని చెప్పారు

చంద్రప్పన్ డిమాండ్

డీగోగార్షియాలో సైనిక స్థావర నిర్మాణంపై అమెరికాతో బ్రిటన్ ఒప్పందం చేసుకున్నది కాబట్టి కామన్‌వెల్తునుంచి భారత్ ఉపసంహరించుకోవాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ చంద్రప్పన్ డిమాండ్ చేశారు

అయితే మంత్రి అందుకు తిరస్కరించారు

కామన్‌వెల్త్‌లోని అత్యధిక దేశాలు గార్షియాలో సైనిక స్థావర యత్నాలను వ్యతిరేకిస్తున్నాయని ఆయన తెలిపారు

చేపలుపట్టే ట్రాలర్ల ముసుగులో అమెరికా గూఢచారి బోట్లు చిటగాంగ్ రేవుల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని శ్రీ జ్యోతిర్మయబాసు అన్నారు

చైనా దక్షిణాఫ్రికా నాయకులతో కుమ్మక్కై అమెరికా రూపొందిస్తున్న అంతర్జాతీయ వ్యూహాన్ని దృష్టిలో పెట్టుకుని యిప్పుడు అమెరికా హిందూమహాసముద్రంలోకి విమాన వాహక నౌకను పంపిన విషయాన్ని పరిశీలించాలని శ్రీ చంద్రప్పన్ కోరారు

డీగోగార్షియాలో సైనికస్థావర నిర్మాణం పట్లచైనా ప్రభుత్వం కూడా హర్షం తెలిపిందని ఇటీవల అమెరికా ఉన్నతాధికారి చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావించారు

గుజరాత్ విద్యార్థుల విడుదలకు డిమాండ్

—లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులచే

న్యూఢిల్లీ మార్చి 12

నిన్న ఢిల్లీలోఅరెస్టు చేయబడిన గుజరాత్ విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులుడిమాండ్ చేశారు

జైలులో విద్యార్థులను సక్రమంగా చూడకపోవటాన్ని సభ్యులు తీవ్రంగా ఖండించారు వీరిని రాజకీయ ఖైదీలుగా పరిగణించాలని సభ్యులుడిమాండ్ చేశారు

ఈ అరెస్టులపై హోంమంత్రి సభలో ప్రకటన చేయటంలో విఫలమవటం పట్ల కూడా సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు నిన్న గుజరాత్‌పై చర్చ సందర్భంగా అరెస్టులపై ప్రకటన చేయగలనని హోంమంత్రి యిచ్చిన హామీని సభ్యులు ప్రస్తావించారు

నేని జీరో అవర్‌లో ఈ సమస్యను ప్రస్తావించేందుకు ప్రయత్నించిన శ్రీ జ్యోతిర్మయబాసు డిప్యూటీస్పీకర్ శ్రీ జి జి స్వెల్‌తో ఘర్షణ పడ్డారు స్పీకర్ స్థానంలో వున్న వారితో వాదోపవాదాలకు దిగుతున్న దృష్ట్యా శ్రీ జ్యోతిర్మయబాసు వ్యాఖ్యలను రికార్డునుంచి తొలగించవలసిందిగా శ్రీ స్వెల్ ఉత్తర్వులిచ్చారు

ఈ అరెస్టులను సభదృష్టికి తీసుకవచ్చేందుకు అన్ని ప్రతిపక్షాలకు చెందినవారు డిమాండ్ చేశారు సభ్యుల అభిప్రాయాలను వినేందుకు శ్రీ స్వెల్ అనుమతించారు

ఎస్.ఎమ్ బెనర్జీ హెచ్చరిక

అరెస్టయిన విద్యార్థులను వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన ఉధృతమవుతుందని కమ్యూనిస్టుసభ్యులు శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ హెచ్చరించారు

విద్యార్థుల అరెస్టుచేసిన విషయాన్ని సభకు తెలుపకపోవడంపట్ల శ్రీ మధులిమాయే (ఎస్ పి) విచారం వ్యక్తంచేశారు

ఈ విషయమై ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని స్వతంత్ర సభ్యులు శ్రీ హెచ్ ఎమ్ పటేల్ కోరారు

గుజరాత్ ఆందోళన ఢిల్లీదాకా వ్యాపించిందని అరెస్టయిన విద్యార్థులను జైలులో వుంచడం ద్వారా ప్రభుత్వం యావత్తు విద్యార్థిజాతినే అవమానపరచిందని శ్రీ వాజ్‌పాయి అన్నారు

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సభ్యుల డిమాండ్లను హోం మంత్రికి తెలపగలనన్న ఆశాభావాన్ని డిప్యూటీ స్పీకర్ వ్యక్తం చేశారు

యాదవ్ చర్చలు కొనసాగింపు

అహమ్మదాబాద్ మార్చి 12

గుజరాత్ రాజకీయ పరిస్థితిపై ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ తన పార్టీ కార్యకర్తలతో నేడు రెండవ రోజు కూడా చర్చలు జరిపారు

శాసన సభ్యత్వాలకు రాజీనామా చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన 20 మంది కాంగ్రెస్ శాసనసభ్యులను అది పార్టీ క్రమశిక్షణ వుల్లంఘన కాగలదని హెచ్చరించారు

ఈ 20 మందిలో చిమన్‌భాయ్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి శ్రీకాంతి లాల్ ఘియా మరో 6 గురు సభ్యులు వున్నారు

అహమ్మదాబాద్‌లో బాష్పవాయు ప్రయోగం

అహమ్మదాబాద్, మార్చి 12

అహమ్మదాబాద్ బంద్ సందర్భంగా నేడిక్కడి వివిధ ప్రాంతంలో పోలీసులపై రాళ్ళు విసురుతున్నవారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు

శ్రీలంక ప్రతినిధివర్గం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 12

భారత అధికార్లతో అత్యవసర ఆర్థిక విషయాలపై చర్చించేందుకు శ్రీలంక ప్రతినిధివర్గం నేడు ఢిల్లీ చేరుకుంది.

అనసరావి నాయకత్వం వహిస్తున్న ఈ ప్రతినిధివర్గం భారతదేశంలో ఐదు రోజులపాటు పర్యటిస్తుంది

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రభృతులు ఈ ప్రతినిధివర్గానికి ఢిల్లీ విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు

ఈ ప్రతినిధివర్గం ఇరిగేషన్ మంత్రి శ్రీ పంత్ తోనూ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తోనూ వాణిజ్య మంత్రి శ్రీ చటోపాధ్యాయ తోనూ చర్చలు జరుపుతుంది.

పేరంభొట్ల డీప్‌కట్ కుంభకోణంపై విచారణ ప్రారంభం

తిరిగి 18 కి వాయిదా

హైదరాబాద్ మార్చి 12

పేరంభొట్ల పాలెం డీప్‌కట్ కుంభకోణంపై హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ఏకసభ్య విచారణ కమిషన్ నేడిక్కడ దర్యాప్తు ప్రారంభించింది.

పి డబ్ల్యు డి కార్యదర్శి శ్రీ బి సి గంగోపాధ్యాయను న్యాయమూర్తి ప్రశ్నించారు ఈ కేసుకు సంబంధించిన రికార్డు అను చూడడం తామింకా పూర్తి చేయలేదని ఈ పరిస్థితిలో పి డబ్ల్యు డి కార్యదర్శిని పరీక్షచేయడం సాధ్యంకాదని ఈ తప్పకం పని కంట్రాక్టర్ల కంపెనీ న్యాయవాది శ్రీ [illegible] ముకుందరెడ్డి (సుప్రీంకోర్టు) నాటి చీఫ్ ఇంజనీర్ తరపు న్యాయవాది శ్రీ ఆర్ భాస్కరరావు అభ్యంతరం చెప్పారు. పరీక్షకు ఇంకా కొంత గడువు కావాలని వాదించారు

అందువల్ల శ్రీ గంగోపాధ్యాయ విచారణ ఈ నెల 18 కి వాయిదా పడింది

నాటి పి డబ్ల్యు డి సంయుక్త కార్యదర్శి శ్రీ జి డి కురేషి తరపున న్యాయవాది శ్రీ బి అయ్యపురెడ్డి హాజరయారు

ఈ కేసులో ప్రభుత్వం ఒక పక్షంకాదు అందువల్ల ప్రభుత్వపక్షాన విచారణ సంఘం ఎదుట ఎవరూ హాజరు కావలసిన పనిలేదని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు అయినప్పటికీ న్యాయమూర్తి కోరే పత్రాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

అవివేదిక చివరిభాగంలోకూడా ప్రభుత్వంపై కొన్ని వ్యాఖ్యలున్నాయి కోర్టులో జరుగుతున్న విచారణను గమనిస్తూ ఎప్పుడైనా ఏమైనా చెప్పదలచుకుంటే చెప్పవచ్చును అని ప్రభుత్వ న్యాయవాదికి న్యాయమూర్తి చెప్పారు

శాసనసభలో వచ్చిన ప్రశ్నల ననుసరించి నాటి పీడబ్ల్యుడి మంత్రి ఆదేశానుసారం తాను సమాచారం సేకరించి 1972 నవంబర్ 16 న ప్రభుత్వానికి ఒక పత్రం సమర్పించానని అది విచారణ నివేదిక కాదని శ్రీ గంగోపాధ్యాయ చెప్పారు అది పత్రం మాత్రమే నన్నారు

నాటి చీఫ్ ఇంజనీర్ దాఖలు చేసిన కాగితాలతోపాటు సచివాలయంలో లభ్యమైన రికార్డుల ఆధారంగా తాను ఆ పత్రం రూపొందించానని శ్రీ గంగోపాధ్యాయ, న్యాయమూర్తికి చెప్పారు

మార్చి 16 నుండి విద్యుత్ వినియోగంపై కోత

10 నుండి 30 శాతం వరకూ

హైదరాబాదు మార్చి 12

ఈనెల 16 నుండి విద్యుత్ వినియోగంపై రాష్ట్ర విద్యుత్‌బోర్డు వివిధ పరిమాణాల్లో 10 నుండి 30 శాతం వరకు కోత విధించనుంది

మాచ్‌ఖండ్ ఎగువ సీలేరుల్లో నీటి నిల్వ అసంతృప్తికరంగా వున్నందున విద్యుత్ ఉత్పత్తి తగ్గింది

ఈకోతను ప్రస్తుత నిబంధనల ప్రాతిపదికగా 1(ఎ)తరగతి క్రిందికివచ్చిన పరిశ్రమలకు 70 శాతం 1(బి) తరగతి క్రిందికి వచ్చిన పరిశ్రమలకు 70 శాతం మేరకు గరిష్ట వినియోగం జరపవచ్చు 70 శాతం అత్యవసర వినియోగ విద్యుత్‌ను యిస్తారు 1(స) తరగతి పరిశ్రమలకు 70 శాతం [illegible] యిస్తారు

మిగతాయిన అత్యవసర సర్వీసులకు 10 శాతం [illegible] ఆంక్షలుండవు

విద్యుత్ వినియోగంలో 60 శాతం [illegible] లైటింగ్‌కు వర్తిస్తుంది

చక్కెర ఖండసారి [illegible] రోలింగ్ ఫ్లోర్‌మిల్లులకు 10 శాతం కోతవిధించారు

విశాలాంధ్ర

1974 మార్చి 13 బుధవారం

'ఎస్సో' వ్యవహారం

విదేశీ నూనె శుద్ధి కంపెనీలలో ఒక్కటైన ఎస్సో కంపెనీకి చెందిన 74 శాతం వాటాలను స్వాధీనం చేసుకునేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించి అందుకు అవసరమైన [illegible]సాయిగా చట్టాన్ని పార్లమెంటు ఆమోదించ[illegible] ప్రతిపాదించింది ఉభయ సభల్లోనూ ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష సభ్యులేకాక కొందరు కాంగ్రెసు సభ్యులు సైతం విదేశీ నూనె కంపెనీలపట్ల ప్రత్యేకించి ఎస్సో వాటాల స్వాధీనంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతిపట్ల తీవ్ర నిరసన తెలిపారు ప్రస్తుతం స్వాధీనం చేసుకోతలపెట్టింది ఆ కంపెనీకి చెందినపంపిణీ మార్కెటింగ్ భాగాలను మాత్రమేనని, అందుకుగాను నష్టపరిహారంగా చెల్లించే రూ 2 59 కోట్లు న్యాయ సమ్మతమైనదనీ పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ డి కె బారువా చేసిన వాదన చివరికి తనపార్టీ సభ్యులను [illegible] స్పీకర్‌ను సైతం సంతృప్తిపరచలేకపోయింది మిగతా 26 శాతం వాటాలను, నూనెశుద్ధి విభాగాలను 1981 నాటికి పూర్తిగా స్వాధీనం చేసుకోగలమని యిందుకై పరిహారంగా చెల్లించే మొత్తం అంతా రూ 18 కోట్లు వుంటుందని ఈ వ్యవహారంలో మొదటి దఫాగా పై చర్య తీసుకొంటున్నట్లు మంత్రి పేర్కొంటున్నారు

ఈ వ్యవహారానికంతా కీలక మైన అంశాలు రెండున్నాయి మొత్తం విదేశీ నూనె కంపెనీల పూర్తి జాతీయకరణ అనే విధానానికి స్వస్తిచెప్పి యిలా దశలవారీగా పెద్ద మొత్తాలలో ముడుపులు చెల్లించి వాటాలుకొనే లొంగుబాటు వైఖరి మొదటిది ఇలా 76 శాతం వాటాలు స్వాధీనం చేసుకొన్న తర్వాతకూడా తిరిగి మరో ఏడేండ్లు ఎస్సో మనదేశం నుండి ఏటేటా కోట్ల కొలది రూపాయల లాభాలు విదేశీ మారకంలో తరలించుకు పోవడానికెందుకవకాశం కల్పిస్తున్నారనే ప్రశ్నకు మంత్రిగారి నుండి సరైన సమాధానం రాలేదు, అసలు సమాధానంకూడా లేదు ఆయన చెబుతున్నదల్లా ఈ ఏడేండ్లలో ముడినూనె దిగుమతికి సంబంధించి ఈ ఏర్పాటువల్ల మనకు ప్రయోజనముంటుందనేదే జాతీయకరణ కెందుకు స్వస్తి చెప్పారనే దానికి యిది సాకుగా మాత్రమే వుపయోగపడుతుంది తప్ప సమాధానం కాదు మనదేశం క్లిష్ట పరిస్థితి ఎదుర్కొన్న ప్రతి సందర్భంలోనూ మన జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిన ఈ కంపెనీపట్ల ప్రభుత్వం యింత మెతకదనం ఎందుకు చూపుతున్నట్లు? ఇరాక్. శ్రీలంక మొదలైన వర్ధమాన దేశాలు విదేశీ నూనెకంపెనీలను జాతీయంచేయగా లేనిది భారత ప్రభుత్వం ఎందుకు ఆ చర్య తీసుకోడానికి తటపటాయిస్తున్నట్లు?

ఇక రెండవ ప్రధానాంశం నష్ట పరిహారానికి సంబంధించింది ఇప్పుడు స్వాధీనం చేసుకోనున్న విభాగాలకు యివ్వజూపే మొత్తం ఏవిధంగ చూచినా అసమర్థనీయం అసలు యింత మొత్తం పెట్టి కొని తెచ్చుకొనేవి ఎందుకూ కొరగాని తుక్కు అని శ్రీ భగవత్‌ఝూ ఆజాద్ లాంటి కాంగ్రెసు సభ్యులే విమర్శిస్తున్నారు అదీకాక గతంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుండి వస్తురూపంలోనే తిరిగి యిచ్చే ప్రాతిపదికపై ఎస్సో రుణంగా తీసుకొన్న ముడినూనెకు ప్రత్యామ్నాయంగా రూపాయిలలో విలువ చెల్లించగా యిపుడు ఎస్సోకిచ్చే పరిహారం మాత్రం విదేశీ మారకంలో ఎందుకు చెల్లిస్తున్నారని లోక్‌సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా సూటిగా ప్రశ్నించగా సమాధానం లేని మంత్రి ఆ వ్యవహారమంతా యింకాపరిశీలనలోవుందని కప్పదాటు వేశారు ఇది చాలదన్నట్లు పరిహారం నిర్ణయించే విషయంలో 25 వ రాజ్యాంగ సవరణచట్టం అనేది ఒకటుందనే వాస్తవాన్నే విస్మరించినట్లు కాంగ్రెసు సభ్యులు కూడా కొందరు అభ్యంతరం చెప్పినందుకు మంత్రి దురాగ్రహం వ్యక్తం చేశారు అసలు యింతకన్నా ముఖ్యమైన విషయం మరొకటుంది మొత్తం తన కార్యకలాపాలకుగాను భారత దేశంలో ఎస్సో పెట్టిన పెట్టుబడులు రు 29 కోట్లు కాగా 1967-70 కాలంలో-కేవలం నాల్గు సంవత్సరాల్లో-అది తరలించుకుపోయిన నికర లాభం మొత్తం రు 104 4 కోట్లు, అంటే పెట్టుబడికి దాదాపు నాలుగు రెట్లు ఈ నాలుగేండలోనే గిట్టిందన్నమాట వాస్తవాలిలా వుండగా అసలు పరిహారంలేకుండానే కంపెనీని జాతీయం చేయవలసింది పోయి మంత్రి విదేశీదోపిడీదార్లకు వకాల్తా పుచ్చుకోడం గర్హనీయం

సంఖ్యాబలం వుందికదా అనే ధీమాతో యిలాంటి బిలును హడావుడిగా ఆమోదింపచేసుకొనే ప్రయత్నాలను విరమించి ఎస్సో వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి పార్లమెంటరీ సంఘాన్ని నియమించడం - యిప్పుడు [illegible] కనీసంగా చేయవలసిన పని ఏ పరిహారమూ లేకుండా పూర్తిగా విదేశీ నూనె కంపెనీలను జాతీయం చేయడం జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అవసరం ఇందుకై పార్లమెంటు లోపలా, బయటా ప్రజాతంత్ర శక్తులు సమైక్యంగా ఆందోళన చేయడమొక్కటే మార్గం

మూడవ వేతనసంఘ సిఫార్సులకు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 12

రైల్వే ఉద్యోగులతోసహా క్లాస్ [illegible] 4 కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతన స్కేళ్ళపై మూడవ వేతన సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం స్థూలంగా ఆమోదించేందుకు నిర్ణయించినట్లు రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషీ [illegible] లోక్‌సభలో వ్రాతపూర్వకంగా అందచేసిన సమాధానంలో తెలిపారు.

ఈ నిర్ణయంమేరకు గార్డుల విధానానికి సంబంధించి పునర్నిర్ణయించవలసిన స్కేళ్ళు ప్రకటించబడ[illegible] ఇతర శాఖలలోని వారి ఆదేశాలం[illegible] యితర విభాగాలవారి వేతన స్కేళ్ళమధ్య సమానత్వం వుండాలనే దృష్టితో సిఫార్సు చేయబడిన స్కేళ్ళను మారిస్తే విపరీతపరిణామాలు సంభవిస్తాయని ఆయన తెలిపారు

ఒరిస్సా లేఖ

ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజకీయాలు : అభివృద్ధి నిరోధక శక్తుల సరికొత్త ఎత్తుగడలు

(విశాలాంధ్ర విలేకరి)

ఒరిస్సా [illegible] నందిని శతపథి ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసినతర్వాత ఎన్నికల తదనంతర పరిస్థితి [illegible] [illegible] ప్రతిపక్షాలు తీవ్రంగా [illegible] [illegible] కొత్త మంత్రివర్గానికి [illegible] బిజూపట్నాయక్ ఒక ప్రకటన చేసినప్పటికీ దాన్ని ఎవరూ అంతగా [illegible] చెయ్యడంలేదు కొత్త ప్రభుత్వానికి వ్యతిరేకంగ బిజూపట్నాయక్ [illegible] [illegible] ప్రజలు [illegible]

[illegible] ఉన్నత [illegible] కారులు [illegible] బిజూ పట్నాయక్ [illegible] బిజూ పట్నాయక్ ఎక్కువగా ఆధారపడినట్లు కనబడుతోంది గత [illegible] జరిగిన [illegible] ఒరిస్సాలో కూడా పునరావృతం అయ్యే [illegible] తద్వారా ప్రభుత్వాన్ని [illegible] ప్రగతిశీల నాయకుల [illegible]

కాంగ్రెసు ఎన్నికలలో గెలిచినందుకు ప్రగతి దళ్ మాట అటుంచి కొందరు కాంగ్రెసు నాయకులే బాధపడుతున్నారు కొందరు కాంగ్రెసు నాయకులు కాంగ్రెసు అభ్యర్థులను ఓడించేందుకై కృషిచేసిన విషయం అందరికీ తెలిసినదే ఉదాహరణం కటక్ నియోజకవర్గంలో ఒక [illegible] కాంగ్రెసు నాయకుడు కాంగ్రెసు అభ్యర్థిని ఓడించేందుకై తీవ్రంగా కృషి చేశాడు మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుతం కాంగ్రెసు [illegible]గా వున్న ప్రముఖుడు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని ఓడించేందుకుగాను కాంగ్రెసేతర అభ్యర్థి తరఫున పని చేశాడు ఒరిస్సాకు చెందిన కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ మంత్రికూడా యిదేవిధంగా వ్యవహరించారు రాష్ట్రంలో ఎటుచూసినా పలు కాంగ్రెసు నాయకులు కాంగ్రెసు అభ్యర్థులను ఓడించెందుకై తీవ్రంగా కృషి చేసినప్పటికీ కాంగ్రెసు అభ్యర్థులు అధిక సంఖ్యలో నెగ్గడం శ్రీమతి నందిని శతపథి ప్రతిష్ఠను ఇనుమడింప చేస్తోంది

శతపథికి వ్యతిరేకంగా

కుట్రలు

నందినీ శతపథి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఆ కాంగ్రెసు నాయకులు ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా గోతులు తవ్వుతున్నారు వెనుకనుండి కుట్రలు పన్నుతున్నారు అయితే దీనివల్ల కూడా వారి లక్ష్యం నెరవేరే ఆశలు కనబడకపోవడంతో కమ్యూనిస్టుపార్టీ సహకారంపైన కాంగ్రెసు మంత్రివర్గం ఆధారపడ్డం ఏమిటని రహస్య ప్రచారం చేస్తున్నారు కమ్యూనిస్టు పార్టీ సహకారానికి [illegible] యితరుల [illegible] రాదా అని [illegible] [illegible] [illegible] [illegible] మెజారిటీ [illegible]

మంత్రివర్గంలో కమ్యూనిస్టులు [illegible] చేరి [illegible] తర్వాత [illegible] అంతాన్ని [illegible] వ్యతిరేకంగా జరిపే ప్రచారంలో [illegible] [illegible] వుండడాన్ని [illegible] అభివృద్ధినిరోధక [illegible] [illegible] చెబుతున్నారు కమ్యూనిస్టు [illegible] అభ్యర్థులను [illegible] [illegible] [illegible] కమ్యూనిస్టు [illegible] మిత్రులు మంత్రివర్గం ఏర్పాటు చెయ్య వలసిందిగా సలహా యిచ్చారు వారి సలహా పాటించకపోవడంతో వారు యిప్పుడు నైరాశ్యంలో పడ్డారు

కమ్యూనిస్టుపార్టీ వైఖరి

ఒరిస్సా కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రసమితి మార్చి 4 వ తేదీన సమావేశమై ప్రభుత్వంలో పార్టీకి భాగస్వామ్యం యివ్వాలని అడగరాదని నిర్ణయించింది ఈ సమావేశానికి కేంద్ర కార్యవర్గం తరఫున శ్రీ భూపేష్ గుప్తా హాజరయ్యారు కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు నందినీ శతపథి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే బలపరుస్తామని ప్రారంభంలో గవర్నరుకు తెలియజేశారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ వలసిందిగా నందినీ శతపథిని గవర్నరు ఆహ్వానించేందుకై ఆ విధంగా తెలియ జేయడం అవసరం

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు లోగడ వలెనే ప్రతిపక్షం బెంచీలలో కూర్చుం శాసనసభ లోపల బయట వుండే మితవాద అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తూ వుంటారనీ ప్రజా సమస్యలపై కేంద్రీకరించి పోరాటాలను నిర్వహిస్తుందనీ కమ్యూనిస్టుపార్టీ ప్రజానీకానికి తెలియ జేసింది

శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యులు తమ స్వంతనాయకుని క్రింద స్వతంత్రపక్షంగా వ్యవహరిస్తుంది

అనేక నియోజక వర్గాల్లో కొందరు కాంగ్రెసు నాయకులు కార్యకర్తలు విచ్ఛిన్న విధానాలు అవలంబించినప్పటికీ కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజాసమైక్య సాన్నిహిత్యం ఏర్పడింది ఈ సాన్నిహిత్యాన్ని మరింత ముందుకు గొనిపోయి కొత్త మంత్రివర్గం అభివృద్ధికర చర్యలనుచేబట్టి అమలు జరిపించేందుకు కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుంది ప్రజలపట్ల ప్రత్యేకించి ఆదివాసీప్రజల [illegible] [illegible] ప్రభుత్వం [illegible] మంత్రివర్గ [illegible] [illegible] [illegible] అభివృద్ధి [illegible] కూటమిని ఎన్నికలలో కాంగ్రెస్ [illegible] [illegible] సందర్భంగా [illegible]

పార్టీ ఫిరాయింపులకు

అభినందనలు

కాంగ్రెస్ వెనుకగల ప్రజానీకం మాట అటుంచి అభివృద్ధికర కాంగ్రెసు నాయకులు ఎన్నికల ముందు ఆ తర్వాత [illegible] అభివృద్ధి నిరోధక కూటమికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు జరిపిన పోరాటాన్ని అభినందిస్తున్నారు కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలమధ్య ఏర్పరచుకున్న పరిమితమైన ఏర్పాటు కోస్తాప్రాంతాల ప్రజల్లో మాత్రమే కాకుండా పశ్చిమ జిల్లాల ప్రజలలో కూడా బ్రహ్మాండంగా పనిచేసింది పశ్చిమ ప్రాంత జిల్లాలలో యింతవరకు స్వతంత్రపార్టీకి చెందిన భూస్వామ్య శక్తులకు ఆటపట్టుగా వున్న విషయం విదితమే కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీలమధ్య ఏర్పడిన ఎన్నికలఅవగాహన [illegible]వ్యతిరేకంగా మితవాద అభివృద్ధినిరోధక శక్తులు అభివృద్ధి నిరోధక పత్రికలు దుష్ప్రచారం చేశాయి

కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీమధ్య జరిగిన ఎన్నికల ఏర్పాట్లవల్లనే ప్రగతిదళ్ అనేక నియోజక వర్గాల్లో ఓడిపోయిందనేది వాస్తవం అంతేకాదు తీవ్ర దోపిడీకి గురవుతున్న ప్రజానీకంపై యీ ఎన్నికల అవగాహన ప్రభావం ఎంతగానో పడింది

కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీ మధ్య ఏర్పడిన యీ అవగాహన ఫలితంగా రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడగలదనీ ప్రగతిశీల చర్యలు అమలు జరుగుతాయనీ ప్రజానీకం భావించారు నందినీశతపథి ప్రభుత్వం ప్రగతిశీల చర్యలు అమలు జరపడంద్వారా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి

లోగడ అపఖ్యాతిపాలైన మాజీ[illegible] శాసన సభ్యులు కమ్యూనిస్టు వ్యతిరేకతను వెళ్ళగక్కే అభివృద్ధి నిరోధక సభ్యులు యీ శాసనసభలోలేకపోవడం ఒకసుగుణం వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు దోహదంచేసే కొన్ని అభివృద్ధికర చర్యలను అమలు జరిపేందుకు యిప్పుడు నందినీ శతపథికి తగిన అవకాశాలు ఏర్పడ్డాయి

ప్రగతిదళ్ పట్టు

తన శాసనసభ్యులసంఖ్య బలంపై ఒరిస్సా ప్రభుత్వ సుస్థిరత ఆధారపడిలేదు ఇక్కడ పార్టీ ఫిరాయింపులు సాధారణం [illegible] కాంగ్రెసు శాసనసభ్యులు మరొక పార్టీలోకి వెళ్ళకూడ [illegible] [illegible] [illegible] [illegible] యిప్పుడు తగినన్ని వసతులు [illegible] చేసినటుగానే [illegible] [illegible] తగినంత [illegible] బాగా యిప్పటికీ వుంది.

నందినీ శతపథి ప్రభుత్వం గత [illegible] పూర్తిగా [illegible] వర్ధిల్ల గ్రామీణ పేదప్రజల పరిస్థితులను అభివృద్ధిపరచుటకై చేబట్టే చర్యలపై ఆ ప్రభుత్వ సుస్థిరత్వం ఆధారపడి వుంటుంది అయితే యిటువంటి అభివృద్ధికర చర్యల అమలుకు ప్రభుత్వ [illegible] పోలీసు [illegible] జమీందారులు ఒరిస్సా ఆర్థిక రాజకీయ జీవితంలో శక్తివంతంగా పాతుకు పోయిన అధిక లాభాపేక్షాపరుల తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుందనడంలో ఏ సందేహం లేదు

కాంగ్రెసు ఒక కార్యక్రమంగాని, ఎన్నికల ప్రణాళిక కాని లేకుండా ఎన్నికలలో పోటీ చేసింది అయితే యిప్పుడు తాను ఏమి చెయ్యదలచుకున్నదీ ప్రజలకు పాలక పార్టీ చెప్పాలి అంతేకాదు ప్రభుత్వం చేపట్టే ప్రగతిశీల కార్యకలాపాల అమలుకు ప్రభుత్వం పరిపాలనా పరంగాను ఇతర రూపాలలో హామీలు కల్పించాలి ఈ చర్యలు అమలు జరిపేటప్పుడు ప్రభుత్వం లోపలనుండి విచ్ఛిన్న చర్యలు జరపడమే కాకుండా ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలు చేసేందుకు తప్పనిసరిగా ప్రయత్నాలు జరుగుతాయి

కమ్యూనిస్టుపార్టీ కనీస కోర్కెల కార్యక్రమాన్ని ముందుకు తీసుకు రావాలని నిర్ణయించింది మితవాద అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలోను ప్రగతిశీల చర్యల అమలులోను నందినీ శతపథి ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీసహాయం ఎల్లప్పుడూ లభిస్తుంది అయితే ప్రజా ప్రయోజనాలకు, రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకంగా ఎట్టి చర్యలు తీసుకున్నా కమ్యూనిస్టుపార్టీ బలపరచదు ఈ ప్రకటనను ఒరిస్సాలోని ప్రగతిశీల శక్తులు బాగానే స్వీకరించాయి మితవాద కూటమి పన్నిన ఉచ్చులో ప్రజలు పడకుండాను, లేదా అభివృద్ధి నిరోధకుల రాజకీయ లక్ష్యాల సాధనకు వీలుగా బలాన్ని పుంజుకోకుండాను కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తుందని ప్రగతి దళ్‌కు స్పష్టం చేసింది పర్యవసానంగాఇటీవల జరిగిన ఎన్నికల పోరాటాల్లో ప్రజలలో గౌరవ ప్రతిష్ఠలను సంపాదించుకున్న కమ్యూనిస్టుపార్టీపై ప్రగతిదళ్ క్రోధాన్ని వెళ్ళగక్కుతోంది

యువకునిచే జపాన్ విమానం స్వాధీనం

—ఒకినావా రాజధానిలో

టోకియో మార్చి 1[illegible]

టోకియో నుండి ఒకినావా రాజధాని నహాకు వెళుతున్న జపాన్ ఎయిర్ లైన్స్ జంబో జెట్ విమానాన్ని ఒక యువకుడు నేడు స్వాధీనం చేసుకున్నాడు

విమానంలో 409 మంది ప్రయాణీకులు 19 మంది సిబ్బంది వున్నారు ఈ విమానంలో 490 మంది ప్రయాణం చేయవచ్చు

టోకియోనుండి బయలుదేరిన విమానం నహా విమానాశ్రయంలో దిగడానికి కొన్ని నిముషాల ముందుగా యువకుడు విమానాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

విమానాన్ని స్వాధీనం చేసుకున్న యువకుడు విద్యార్థి లాగా వున్నాడని ఎయిర్ లైన్స్ ప్రతినిధి యు పి ఐ విలేకరికి తెలిపారు నహా విమానాశ్రయంలో విమానం దిగటానికి కొద్ది నిమిషాల ముందుగా యువకుడు ఒక సంచితో కాక్‌పిట్‌లో ప్రవేశించి ప్రస్తుతం విమానం నా స్వాధీనంలో వుందని ప్రకటించాడని అన్నారు

కాక్ పిట్ లో యువకునితోపాటు మరి కొంతమంది మళ్ళింపుదారులు వున్నదీ లేనిది తెలియదని ఎయిర్‌లైన్స్ ప్రతినిధి అన్నారు విమానం దిగిన వెంటనే 100 మంది పోలీసులు విమానం దగ్గరికి వెళ్ళారు

విమానంనుండి దిగటానికి మహిళలను పిల్లలను మళ్ళింపుదారుడు అనుమతించాడు 50 లక్షల అమెరికా డాలర్లను చెల్లించాలని ఆ యువకుడు డిమాండ్ చేశాడు

జపాన్ రవాణాశాఖ మంత్రి మసతోషి టోకునాగా పార్లమెంటుకు పై విషయాన్ని తెలిపారు ఇటీవలనే ఈ విమానాన్ని టోకియో నహా మార్గంలో ప్రవేశపెట్టారు

ఇంతమంది ప్రయాణీకులు గల విమానాన్ని మళ్ళించడం ఇదే ప్రథమ మని ఎయిర్ లైన్స్ ప్రతినిధి చెప్పారు

తిరిగి ఆహార కొరత ప్రమాదం

రోమ్ మార్చి 12

ప్రపంచంలో ఆహార కొరత ప్రమాదం ఈ సంవత్సరం తిరిగి ఏర్పడవచ్చునని ఐరాస ఆహార సంస్థ డైరెక్టర్ డాక్టర్ అడ్డెకి బోర్మా నేడు హెచ్చరించారు

గత సంవత్సరం పంటలు పరిస్థితి బాగా వుండటంవల్ల ఆహార సంక్షోభాన్ని అధిగమించటం జరిగింది అయితే నిల్వల పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదు అని ఆయనన్నారు.

గత వేసవిలో గోధుమ నిల్వలు అత్యంత ప్రమాదస్థితికి అంటే 2 9 కోట్లు టన్నులకు పడిపోయాయి. ప్రపంచ వార్షిక వినియోగంలో ఇవి నాలుగు వారాలకు మాత్రమే సరిపోతాయని తెలిపారు

కృష్ణమీనన్ ఆరోగ్యపరిస్థితిలో కొంత మెరుగు

లండన్ మార్చి 12

గత శనివారం అస్వస్థులైన మాజీరక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఆరోగ్య పరిస్థితి మెరుగావుంది అయితే ఆయన ఇంకా ఆసుపత్రిలోనే వుండవలసి వుంది

మొదట అనుకొన్న ప్రకారం ఈవారాంతంలో స్వదేశానికి తిరిగి రావాల్సి వుంది. కొంతకాలంవరకు ప్రయాణం చేయవద్దని డాక్టర్లు సలహాఇచ్చారు

కిరోసిన్ సరఫరాలో 20 శాతం కన్నా మించి కోత ఉండదు

డి కె బారువా వెల్లడి

కలకత్తా మార్చి 11

ఇకేవల కిరోసిన్ సరఫరాలో విధించిన 20 శాతం కోతమించి ఇంకా కోత విధించడం జరగదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ దేవ్ కాంతబారువా నేడిక్కడ తెలిపారు

డం డం విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఏమైనప్పటికీ కిరోసిన్ కోటాలో విధించిన కోతవలన హైస్పీడ్ డీజిల్ ఆయిల్ ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు

బస్సు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

కొత్తగూడెం, మార్చి 12

ఇక్కడకు 50 కిలోమీటర్ల దూరానగల రెడ్డిగూడెంలో ఆర్ టి సి బస్ ప్రమాదంలో దారినపోతున్న ఒక వ్యక్తి మృతిచెందాడు.

హనుమకొండనుండి వస్తున్న బస్సు ఆ వ్యక్తిపై నుండి పోయింది

బస్ డ్రైవరు పరారీ అర [illegible] దర్యాప్తు జరుపుతు[illegible]

నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల చట్టం క్రింద 1956 భారత కంపెనీల చట్టం 25వ సెక్షన్ ప్రకారము యీ క్రింద పేర్కొన్న వ్యక్తులు ప్రెసిడెంట్లుగా మరియు చీఫ్ ప్రమోటరుగా తమ పేర్ల కెదురుగా పేర్కొన్న అసోసియేషన్లను పరిమిత లయబిలిటీతో పేరుకు చివర లిమిటెడ్ ప్రయివేట్ లిమిటెడ్ పదములు లేకుండా రిజిష్టర్ చేసేందుకు లైసెన్సులకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల రిజిస్ట్రారు హైదరాబాద్ వారి ద్వారా దరఖాస్తులు పెట్టుకున్నారు ఖాదీ గ్రామీణ పరిశ్రమలు నెలకొల్పుట [illegible] సేవ చేయుట సమానావకాశకల్పన ద్వారా సర్వోదయ సమాజ స్థాపనకు పాటుపడుట వగైరు సంస్థల ప్రధానాశయములు వాటి మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ఆయా సంస్థల్లో ఈ దిగువ చిరునామాలలో చూచుకొనవచ్చును పై దరఖాస్తుల విషయములో ఆక్షేపణలున్న వ్యక్తులు కంపెనీలు అసోసియేషను తమ ఆక్షేపణలను నేటినుండి 30 రోజులలోగా హైదరాబాద్‌లోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలశాఖ డిప్యూటీకార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ వ్యాపారేతర కంపెనీల రిజిస్ట్రారు 4 1 936 హుమయూన్ నగర్ హైదరాబాదు 1 అను వారి లేఖ ద్వారా తెలుపుకొనవలయును

(1) ఎ రామయ్య [illegible] ఇండస్ట్రీస్ [illegible] (పో) కోవూరు (తా) నెల్లూరు (జిలా) (2) పి సత్యనారాయణ [illegible] ఇండస్ట్రీస్ 10 53 [illegible] కావలి కావలి (పో అండ్ తా) నెల్లూరు (జి) (3) కరిం దేవదానం [illegible] ఇండస్ట్రీస్ అసోసియేషన్ శాంతినగర్ (పో వయా కోదాడ్ హుజూర్ నగర్ (తా) నల్గొండ (జి) (4) [illegible] యాదగిరి సుధా అండ్ రమేష్ ఇండస్ట్రీస్ ఇం నెం 16 1 67 చెంచల్‌గూడ హైదరాబాద్ (5) భువనగిరి దుర్గయ్య మాదాపురం నరసింహ విలేజీ ఇండస్ట్రీస్ అసోసియేషన్ మాదాపురం (గ్రా అండ్ పో) కరీంనగర్ (తా అండ్ జి) (6) కొడవటి తిమ్మన్న రామసాగరం [illegible] విలేజీ ఇండస్ట్రీస్ అసోసియేషన్ రామసాగరం (గ్రా అండ్ పో) [illegible] (తా) [illegible] (జి) (7) [illegible] ఇండస్ట్రీస్ అసోసియేషన్ [illegible] పెంట (గ్రా అండ్ పో) [illegible] (8) గారపాటి పున్నేశ్వరరావు గారపాటి పున్నేశ్వర విలేజీ ఇండస్ట్రీస్ అసోసియేషన్ [illegible]గూడెం (పో) చింతలపూడి (తా) పశ్చిమ గోదావరి (జి)

ప్రణాళికాంతానికి 5 కోట్ల హెక్టార్లకు నీరు

న్యూఢిల్లీ మార్చి 11

5 వ ప్రణాళికాంతానికి దేశంలో 5 కోట్ల 70 లక్షల హెక్టార్ల భూమికి నీటి పారుదల సౌకర్యం ఉంటుందని అంచనా

ఇందులో 2 కోట్ల 70 లక్షల హెక్టారు ప్రధానమైన మధ్యరకం నీటిపారుదల పథకాలకిందికి 2 కోట్ల 90 లక్షల ఎకరాలు చిన్నతరహా పథకాలకిందికి వస్తాయని [illegible] విద్యుత్‌శాఖ డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ నేడు రాజ్యసభలో చెప్పారు

దేశంలో పంటలు పండుతున్న ప్రాంతం మొత్తం 14 కోట 90 లక్షల హెక్టార్లుం దన్నారు

కర్ణాటక నీటి పథకాలు

కర్ణాటకలో 2[illegible] గ్రామీణ నీటి సరఫరా పథకాలను కేంద్రం ఆమోదించింది 488 గ్రామాలకు సౌకర్యంకలిగించే యీపథకాలకు రు. 309 లక్షలవుతుందని వర్క్స్ హౌసింగ్ మంత్రి శ్రీ ఓంమెహతా లోక్ సభలో చెప్పారు

ఈ కార్యక్రమానికి గత ఏడాది రు 100 లక్షలు ఈ ఏడాది ఇంతవరకూ రు 70 లక్షలు మంజూరు చేశామన్నారు

ప్రణాళికాంతానికి 16 ౦౦ మిలియన్ కిలోవాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తిలక్ష్యం చేరగలమా లేదా అన్న విషయంపై అంకెలను తగ్గిస్తున్నామని ఇరిగేషన్ విద్యుత్ మంత్రి శ్రీ కె సి పంత్ రాజ్యసభలో శ్రీ కృష్ణకాంత్‌కు తెలిపారు

యూనివర్సిటీ సిలబస్

అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కోర్సుల సాధారణ స్వరూపాన్ని విస్తృతంగా రూపొందించే నిపుణుల కమిటీని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నియమించింది

విద్యామంత్రి నూరుల్ హసన్ లోక్ సభలో యీ విషయం తెలిపారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలకు కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

జగన్నాథ దేవాలయం

జాతీయ ప్రాముఖ్యతగల రక్షిత కట్టడంగా జగన్నాథదేవాలయాన్ని [illegible] ప్రభుత్వం నిర యించిందని నూరుల్ హసన్ తెలిపారు

ట్రాక్టర దిగుమతి నిలిపివేత

తమ్ము [illegible] ట్రాక్టర్ల గురించి ఫిర్యాదులు వచ్చిన తర్వాత కొన్నిరకాల ట్రాక్టర్ల దిగుమతి నిలిపివేశామని వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలి అహ్మద్ లోక్ సభలో చెప్పారు

1969 70 లో ఈ ట్రాక్టర్లను వ్యవసాయ పరికరాల కార్పొరేషన్ సరఫరా చేసింది 1971 72 ఒప్పందాలమేరకు వీటిని విదేశీ సరఫరాదార్లకు తిప్పి పంపుతున్నాం ఒప్పందంలోవున్న అంశాలపై తప్ప ఇతర విషయాల్లో నష్టపరిహారం ఇచ్చు ప్రతిపాదన నిర్దిష్టంగా లేదని అహ్మద్ అన్నారు

ధన్‌బాద్ వద్ద కాల్పుల్లో ముగ్గురి మృతి

రైల్వే కార్మిక నాయకుని హత్యవల్ల ఉద్రిక్తత

దన్‌బాద్ మార్చి 11

ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలోగల గోమోహవద్ద కాల్పులలో ఏడు సంవత్సరాల బాలునితోసహా ముగ్గురు మరణించారు దీనితో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

రైల్వే వుద్యోగుల ప్రముఖ నాయకుడు ఆదివాసుల నాయకుడు శ్రీ సదానందఝాను నలుగురు వ్యక్తులు కాల్చిచంపారు ఈ నలుగురిలో యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ రాయచౌదరి వున్నారని తెలుస్తున్నది

శ్రీ ఝాను హత్య చేశారన్న వార్త తెలియగానే వందలాదిమంది రైల్వే ఉద్యోగులు పట్టణంలోని ప్రముఖ వ్యాపారి శ్రీ కల్యాణ్‌సింగ్ ఇంటిపై దాడిచేశారు శ్రీ ఝా హత్యతో శ్రీ కల్యాణ్‌సింగ్‌కు సంబంధమున్నట్లు తెలుస్తున్నది

శ్రీ కల్యాణ్‌సింగ్ తన ఇంటిలోనుండి తుపాకితో కాల్పులు జరిపారు. కాల్పులలో బజారులో ఆడుకుంటున్న ఏడు సంవత్సరాల బాలునితో సహా యిద్దరు మరణించారు

అంతకుముందు రైల్వే ఉద్యోగులు శ్రీ శ్రీ ఝాను హత్యచేసిన దుండగులు పారిపోతున్న బస్సును తగులపెట్టారు ఒక స్కూటరును కూడా తగులపెట్టారు

ఆ ప్రాంతంలో 144 వ సెక్షన్‌ను విధించారు పోలీసులు గస్తీ తిరుగుతున్నారు, ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు

స్పీకర్ ఆదేశం

ధన్‌బాద్ హత్యలపై

హోంమంత్రి ప్రకటనకు

న్యూఢిల్లీ మార్చి 11

ధన్‌బాద్‌వద్ద ఇటీవల ఆదివాసి [illegible] వ్యవసాయ కార్మికుని కాల్చి చంపిన ఘటనపై హోంమంత్రి ప్రకటన చేయాలని స్పీకర్ నేడు లోక్ సభలో [illegible]

[illegible] లేవనెత్తుతూ ఈ ఘటనం కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదని శ్రీ మధు దండావతే (సోషలిస్టు) అన్నారు ఆదివాసి [illegible] కార్మికులపై కాల్పులు జరపడం భూస్వాములకు కొత్తేమీ కాదన్నారు

అలాంటి ఘటనలు జరిగిన వెంటనే ప్రభుత్వం వివరాలతో ప్రకటన చేయాలని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా అన్నారు

ఈ ఘటనపై (రాష్ట్ర ప్రభుత్వంనుండి) సమాచారం సేకరించి ప్రకటన చేస్తానని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధా చెప్పారు

నూనె ఆంక్షల ఎత్తివేతకు విముఖత

నూనె ఉత్పత్తి దేశాల వైఖరి

బీరుట్ మార్చి 11

అమెరికాకు నూనె సరఫరాపై ఆంక్షలు ఎత్తివేయడానికి నూనెను ఉత్పత్తి చేసే దేశాలు వ్యతిరేకించాయని అభిజ్ఞ వర్గాలు నేడు తెలియజేశాయి

ట్రిపోలీలో బుధవారంనాడు జరిగే నూనె ఉత్పత్తి దేశాల సంస్థ సమావేశం గనుక జరిగితే యీ ఆంక్షలను ఎత్తివేసే అవకాశాలు గాని, సడలించే అవకాశాలుగాని [illegible] లేవని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి

ఈ సమావేశం జరుగుతున్న దేశమైన లిబియా యే ఇందుకు వ్యతిరేకంగా ఓటు చేస్తుంది

ఆంక్షలను సడలించాలన్న ప్రతిపాదనను కువాయిట్ నూనె శాఖ మంత్రి అబుల్ రహమాన్ అట్కి రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇరాక్ ఈ సమావేశానికి హాజరుకాదు

5 వ పణాళిక తుదిరూపురేఖల నిర్ణయంలో జాప్యం

న్యూఢిల్లీ మార్చి 11

ఐ వ పంచవర్ష ప్రణాళిక తుది రూపు రేఖలు పూర్తి చేయడానికి కనీసం మరో మూడు నెలలు పట్టవచ్చును

దేశంలో ధరవరల అనిశ్చితస్థితి అంతర్జాతీయ విపణిలో నూనె ధర అనిశ్చితస్థితి ఫలితంగా వనరుల సర్వే జరుపుతున్న బృందానికి ఒక అంచనా వేయడం అసాధ్యమైపోతోందని ప్రణాళికా సంఘం భావిస్తోంది

తమిళనాడులో శివసేన ధోరణులు

శాసన సభలో కమ్యూనిస్టు నాయకుని విమర్శ

మద్రాసు మార్చి 12

తమిళనాడులో కూడా శివసేనవంటి ధోరణులు తలెత్తుతున్నాయని నేడు రాష్ట్రశాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ కె టి కె తంగమణి తెలియజేశారు.

తమిళనాడులో నివసిస్తున్న మలయాళీయులపై దాడులు జరుగుతున్నాయి ఈ దాడులకు సంబంధించి విశిష్ట ఘటనలను ఆయన ఉదహరించారు

కోయంబత్తూరు ఉప ఎన్నికల అనంతరం అక్కడి మలయాళీయులపై దాడులు జరుగుతున్నాయని వారి షాపులు తగులబెట్టబడినాయని ఆయన తెలిపారు

ఎ డి యం కె కు చెందిన శ్రీ కోవై చెళియన్ ప్రసంగిస్తూ కోయంబత్తూరులో ముగ్గురు మలయాళీయుల షాపులు తగులబెట్టబడినవని ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదును నమోదు చేసుకునేందుకు వారు తిరస్కరించారని అన్నారు

రెవిన్యూ మంత్రి ఖండన

కోయంబత్తూరులోమలయాళీయులపైదాడులు జరుగలేదని ఇవి పూర్తిగా నిరాధారమైన ఆరోపణలని రెవిన్యూమంత్రి శ్రీ సిద్దిక్ పాషా ఖండించారు

షణ్ముగం హామీ

శివసేనవంటి ధోరణులు ఒకవేళ తలెత్తితే వాటిని అణచివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వర్క్స్ మంత్రి శ్రీ ఎ యు షణ్ముగం ప్రభుత్వంతరఫున హామీయిచ్చారు

నదీ జలాలపై కేరళ తమిళనాడుల మధ్య కుదిరిన ఒప్పందం ఇతర ఒప్పందా వల్ల ఉభయ రాష్ట్రాల మధ్య సంబంధాలు సుదృఢమయ్యాయని, ఈ సంబంధాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని ఆయన సభ్యులను కోరారు

కావేరి జలాల వివాదం

కావేరి జలాల వినియోగంపై కర్నాటక కేరళ రాష్ట్రాలతో కుదుర్చుకునే ఒప్పందం ఇంతవరకు కావేరి జలాలపై తమిళనాడుకు గల ఇరిగేషన్ హక్కులకు భంగం కలగకుండా వుండేట్లు ప్రభుత్వం చూడగలదని నేడు [illegible] శాసనసభలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ యు షణ్ముగం హామీ ఇచ్చారు

మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నియమించిన అధ్యయన బృందానికి రాష్ట్రంలో కావేరి జలాల వినియోగానికి సంబంధించిన వివరాలను సమర్పించిందని ఆయన తెలిపారు

డీజిల్ పంపు సెట్లను కరెంట్ సెట్లుగా మార్చే కార్యక్రమం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12

గుజరాత్ మహారాష్ట్రల్లో ప్రయోగాత్మకంగా డీజిల్ పంపుసెట్లను విద్యుత్‌తో నడిచే పంపుసెట్లుగా మార్చుటకు గ్రామీణ విద్యుదీకరణసంస్థ పని ప్రారంభించిందని నేడు లోక్‌సభలో తెలుపబడింది.

శ్రీ ప్రసన్నభాయ్ ప్రశ్నకు సమాధానంగా విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ కె సి పంత్ పై విషయాన్ని తెలిపారు.

విద్యుత్ ప్రసార పంపిణీ లైన్లను పటిష్టం చేయుటకు అవసరమగు అవసర మైన [illegible] పంపుసెట్లను మార్చుటకు వ్యవసాయ దారులకు ఋణ సహాయాలకు సంబంధించిన వివరాలు సేకరించబడ్డాయని తెలిపారు

ఇరాన్ నుండి క్రూడ్‌ఆయిల్

భారత్‌లో శుద్ధిచేయుటకు ఈ సంవత్సరం ఇరాన్ నుండి 20 లక్షల టన్నుల క్రూడ్‌ఆయిల్ లభిస్తుందని నేడు లోక్ సభలో తెలుపబడింది

మరొక ప్రశ్నకు సమాధానంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పరిశీలించి నివేదికను అందజేయుటకు ధరల కమిటీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పెట్రోలియంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ తెలిపారు

మద్రాస్ ఫర్టిలైజర్స్ చే యూరియా ఎరువుల ఫ్యాక్టరి

ఎమ్ ఎఫ్ ఎల్ ఎరువుల ఉత్పత్తికై మద్రాస్ ఫర్టిలైజర్స్ కంపెనీ మూడవ ఎరువుల ఫ్యాక్టరి స్థాపనకై చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని నేడు లోక్‌సభలో తెలుపబడింది

కేరళ తీర ప్రాంతంలో నూనె అన్వేషణ

కేరళ తీర ప్రాంతంలో నూనె అన్వేషణ జరుపుటకు కొన్ని విదేశీ [illegible] కంపెనీలు ప్రభుత్వాన్ని అనుమతి కోరాయని నేడు లోక్‌సభలో పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి శ్రీ డి కె బారువా తెలిపారు

కేరళ తీర ప్రాంతంలో నూనె లభించే అవకాశాలు లేవని సోవియట్‌బృందం చేసిన సర్వేలో తెలుపబడిందని, అయితే మరొక విదేశీకంపెనీ అందచేసిన నివేదికను నూనె సహజ వాయువుల కమిషన్ పరిశీలిస్తున్నదని తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి సమగ్ర వ్యూహం

మూడు ప్రాంతాల ప్రణాళికా, అభివృద్ధి కమిటీల సమావేశంలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన

హైదరాబాదు మార్చి 11

రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోని వెనుకబడిన ప్రాంతాలను త్వరితంగా అభివృద్ధి పరచేందుకు ఒక సమగ్ర విధానం రూపొందించవలసిన ఆవశ్యకతను గురించి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నొక్కి చెప్పారు.

రాయలసీమ, తెలంగాణా కోస్తా ప్రాంతీయాభివృద్ధి కమిటీల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

మిగిలిపోయిన పనులను పరిపూర్తి చేయడానికి ఆవశ్యకమైన [illegible] ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన సలహా ఇచ్చారు. రాష్ట్రం 5 వ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రి పెట్టుబడి ఎంత అన్నది ఇంకా నిర్ధారించలేదని ఆయన చెప్పారు. వివిధ రంగాలకు కేటాయింపులను సూచించడం ఇప్పుడే సాధ్యం కాదని అన్నారు.

ప్రణాళికా కేటాయింపులేగాక కేంద్రం మాత్రం రూపొందించేటప్పుడు ప్రధాని హామీ యిచ్చిన అదనపు సహాయం కూడా లభ్యమౌతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ రంగా లభ్యమయ్యే సొమ్ము ఎంతో ఇప్పుడే చెప్పలేకపోయినప్పటికి [illegible] గానే వుంటుందని చెప్పారు.

ఈ మూడు అభివృద్ధి కమిటీల సభ్యులకు సాయం చేసేందుకు నిపుణులను నియమిస్తామని ఆయన చెప్పారు.

రాయలసీమ ప్రాంతానికి మాస్టర్ ప్లాన్ రూపొందించబడిందని దాన్ని ముఖ్యమంత్రి మెచ్చుకున్నారు.

రాష్ట్రాభివృద్ధిలో ఈ మూడు కమిటీలు భాగస్వాములుగా పనిచేయగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

విజయవాడలో 70 పాకలు దగ్ధం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ మార్చి 11

విజయవాడ హనుమాన్ పేటలో నేటి సాయంత్రం 7 గంటల ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో దాదాపు 70 పూరిపాకలు దగ్ధమయ్యాయి.

రిక్షావంతెనకు ఎగువన హనుమాన్‌పేట పైపు కాలువ ప్రక్క వగల పాకలు ఈ ప్రమాదానికి గురయ్యాయి.

పూరి పాకలలో నివసిస్తున్న 150 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. వీరందరూ రిక్షా డ్రైవర్లు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొని జీవించేవారు. కొంతమేరకు తమ వున్న కొద్దిపాటి సామగ్రిని కాపాడుకొన గలిగారు.

నేడు ఒక పాకలో ముందుగా నిప్పు అంటుకున్నది అదే పాకలోనే [illegible] నివసించుకున్నదని అయితే వెంటనే నిప్పు ఆర్పివేశారని పోలీసులు చెపుతున్నారు. ఆ ఘటనకు సంబంధించిన ఒక స్త్రీని పోలీసు కస్టడీలోకి తీసుకున్నారు.

నేటి అగ్నిప్రమాదంపై పోలీసు దర్యాప్తు చేస్తున్నారు. సబ్‌కలెక్టర్ శ్రీ [illegible], తహశీల్దార్ శ్రీ వెంకటేశ్వర [illegible] శ్రీ ఎ. ఆర్. [illegible] ప్రమాద స్థలానికి వెంటనే వెళ్ళారు.

మాచవరం డౌన్‌లో మరో ప్రమాదం

మాచవరం డౌన్‌లో నేటి సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక పూరిఇల్లు దగ్ధమయింది.

అమెరికా యత్నాలపై మార్క్సిస్టుపార్టీ ఆందోళన

కలకత్తా మార్చి 11

హిందూమహాసముద్రంలో నైనిక స్థావరాలను నెలకొల్పడానికి అమెరికా చేస్తున్న దురాక్రమణ ప్రయత్నాలపట్ల మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో ఆందోళన ప్రకటించింది.

సోవియట్ యూనియన్, చైనాతో మైత్రి వృద్ధిచేసుకోవడం ద్వారా డీగోగార్షియా దీవిలో అమెరికా బ్రిటన్ల ప్రయత్నాలను [illegible] పొలిట్ బ్యూరో నిన్నయక్కడ అమోదించిన తీర్మానంలో [illegible].

సోవియట్ చైనా విభేదాలు త్వరలోనే సమసిపోతాయనీ ఆ [illegible] సామ్రాజ్య వాదుల ఎత్తులను పెకలించేందుకు ఈ దేశాలు పరస్పరం సహకరించి కృషి చేస్తాయన్న ఆశాభావాన్ని మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలో ప్రకటించింది.

శివసేనవంటి జాతివ్యతిరేక కార్మికవర్గ వ్యతిరేక ఫాసిస్టుసంస్థను ప్రోత్సహిస్తున్నందుకు పొలిట్‌బ్యూరో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించింది.

బొంబాయి ఎన్నికలలో శివసేనతోపొత్తు శ్రీమతి ఇందిరాగాంధి సంపూర్ణ అంగీకారం అనుమతి ఫలితంగానే [illegible] పొలిట్ బ్యూరో జాతీయ పరిస్థితిపై ఆమోదించిన తీర్మానం [illegible].

కాంగ్రెసును వ్యతిరేకించే అందరినీ చీల్చేందుకు శివసేనను ఉపయోగించడాన్ని పొలిట్ బ్యూరో ఖండించింది.

సమిష్టి భద్రత వ్యవస్థ

[illegible] ప్రతిపాదించిన ఆసియా సమిష్టి భద్రత వ్యవస్థలో చైనా పాల్గొనడం అత్యంత అవసరమని పొలిట్ బ్యూరో పేర్కొన్నది.

భద్రత వ్యవస్థ [illegible] సోవియట్ ప్రకటించలేదని [illegible] వంటి వ్యవస్థ ఆసియా [illegible] సామ్రాజ్యవాద [illegible] వ్యతిరేకంగా వుండాలని [illegible].

[illegible] సమిష్టి భద్రతా వ్యవస్థ [illegible] తాత్కాలికంగా [illegible] ఉత్తరకొరియా ఉత్తర వియత్నాం లతో పాటు అత్యాధిక జనాభాగల చైనాకూడ పాల్గొనడం అవసరం.

పొద్దుతిరుగుడు మానె

న్యూఢిల్లీ, మార్చి 11

ప్రస్తుత సంవత్సరంలో 10 వేల టన్నుల పొద్దుతిరుగుడు విత్తనాల నూనెను సరఫరా చేసేందుకు సోవియట్ సంసిద్ధతను వ్యక్తం చేసిందని వ్యవసాయ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి పి మౌర్య నేడు రాజ్యసభలో చెప్పారు.

సోవియట్‌తో చర్చించి ధరను ఇంకా నిర్ణయించవలసివున్నదని యీ సరఫరా నాణ్యత ప్రాతిపదికపై జరుగుతుందని చెప్పారు.

యువజన సంఘ నాయకునిపై హత్యకేసు కొట్టివేత

మచిలీపట్నం మార్చి 12

దివి తాలూకా ఆంధ్రదేశ [illegible] మాలెంపాటి కమలాకరరావు హత్యకేసులో ముద్దాయిలు నిర్దోషులని జిల్లా కోర్టు నేడు తీర్పు చెప్పింది.

గత సంవత్సరం మార్చి 18న నడకుదురు దగ్గర జరిగిన ఘర్షణలో కమలాకరరావును హత్య చేసినట్లు జిల్లా యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ ఆజాద్ మరో 10మందిపైన కేసు నమోదు చేయబడింది. శ్రీ ఆజాద్ శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు కుమారుడు.

ఈ హత్య కేసులో ముద్దాయిలు అందరూ నిర్దోషులని కృష్ణా జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ నారాయణరావు తీర్పు చెప్పారు.

ముద్దాయిల తరఫున శ్రీ కోపూరు మద్ది రామయ్య శ్రీ ఖాజా సుబ్బారావు వాదించారు.

ఆదాయపు పన్ను చెల్లించని వ్యక్తి అరెస్ట్

విజయవాడ మార్చి 12

ఆదాయపుపన్ను బకాయి చెల్లించనందుకు కృష్ణాజిల్లా కొనూరు గ్రామానికి చెందిన శ్రీ గుత్తికొండ నర్సింహారావును నేడు ఆదాయపుపన్ను శాఖ వసూలు విభాగం అధికారులు అరెస్టు చేశారు.

అరెస్టుచేసిన వ్యక్తిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించడం జరిగిందని అధికారులు చెప్పారు.

విద్యుదీకరణ పథకాలకు రు. 16 లక్షలు

హైదరాబాద్ మార్చి 11

ఆంధ్రప్రదేశ్‌లో మరొక రెండు గ్రామీణ విద్యుదీకరణ పథకాల నిమిత్తం గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ రు 16 లక్షలు మంజూరు చేసిందని నేడిక్కడ ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఒక పథకాన్ని కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి తాలూకాలో అమలు జరుపుతారు. దీనివలన [illegible] నష్టాలను తగ్గుతాయని ఎద్యుత్ మిగులుతుందని ఆ ప్రకటన తెలియజేసింది. ఈ పథకం పూర్తయ్యేసరికి మూడుయేండ్లు పడుతుంది ఎద్యుత్ లైన్ల నష్టం 37 96 శాతం నుండి 12 81 శాతానికి తగ్గుతుంది.

కరీంనగర్‌జిల్లా మహాదేవపూర్ బ్లాక్‌లో రెండవపథకం రెండేండ్లలో పూర్తవుతుంది. 170 వ్యవసాయ పంపుసెట్లకు 12 వ్యవసాయాధార పరిశ్రమలకు ఎద్యుత్‌ను సరఫరా చేస్తుంది దీనితోపాటు 400 కనెక్షన్లు గృహోపయోగాలకు వాణిజ్య సంస్థలకు ఇస్తారు.

రాష్ట్రంలో 2060 గ్రామాలకు ఎద్యుత్ సరఫరా చేయడానికి 60 పథకాల నిమిత్తం యింతవరకు రు 23 [illegible] కోట్లను కార్పొరేషన్ మంజూరు చేసింది. ఇందులో 24 పథకాలను వెనుకబడిన ప్రాంతాల [illegible] ఆర్థిక అభివృద్ధి నిమిత్తం [illegible] పథకాలను [illegible] ఎద్యుత్ [illegible].

పథకాలన్నీ పూర్తయ్యేటప్పటికి 4300 పంపుసెట్లకు ఎద్యుత్ సరఫరా అవుతుంది. 3200 వ్యవసాయాధార పరిశ్రమలకు కూడ ఎద్యుత్ సరఫరా అవుతుంది.

ఐక్యపోరాటం

([illegible])

[illegible] ప్రజలు [illegible] దుష్పరిపాలన [illegible] ఎదుర్కొన్నారని ఆయన చెప్పారు.

అయితే అరాచకాన్ని సృష్టించడానికి ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి కాంగ్రెసును మితవాద అభివృద్ధినిరోధక విధానం పైపు నెట్టడానికి ఈ ప్రజావెల్లువను ఉపయోగించేందుకు మితవాద అభివృద్ధినిరోధక పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలో గుజరాత్‌లను సృష్టించాలని వాంఛిస్తున్నారని ఆయన చెప్పారు.

ఎన్నికల సమీక్ష

మితవాద అభివృద్ధినిరోధకుల ఆటకట్టించడానికి ప్రజావెల్లువను సక్రమ మార్గాలపై నడిపించడానికి ఉమ్మడిసమస్యగా తీసుకొనాల్సిన బాధ్యత కాంగ్రెసులోని అభ్యుదయకర శక్తులతోసహా వామపక్ష ప్రజాతంత్ర శక్తులపై ఉన్నదని ఆయన తెలిపారు.

వనలేని రాజకీయ విధానానికి స్వస్తి చెప్పి ప్రజా వెల్లువకు నాయకత్వం వహించడానికి కమ్యూనిస్టుపార్టీ ఇతర వామపక్ష ప్రజాతంత్రశక్తులతో చేతులుకలపవలసిందిగా మార్క్సిస్టుపార్టీ సోషలిస్టుపార్టీలకు శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఎన్నికలపై కేంద్ర కార్యవర్గం తనతీర్మానంలో సంతృప్తిని వ్యక్తంచేసింది.

తమ ఎదురుదాడిని తీవ్రతరం చేయడానికి ఎన్నికలలో అధికారంలోకి రావాలని అభివృద్ధినిరోధకశక్తులు సిద్ధమైన ప్రయత్నం [illegible] వైఫల్యంచెందిందని ఆ తీర్మానం తెలిపింది.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేద ప్రజలను చైతన్యయుతమైన పాత్ర వలన మితవాద అభివృద్ధి నిరోధక రాజకీయ పార్టీలు ఓటమి చెందాయి. ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ విధానం సరైనదని రుజువు అయింది. అభివృద్ధి నిరోధకపార్టీలను ఓడించడంలో కమ్యూనిస్టుపార్టీ చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహించిందని ఆ తీర్మానం పేర్కొన్నది.

క్లిష్ట పరిస్థితులలో గ్రామీణ పేదలనుండి లభించిన సహాయాన్ని కాంగ్రెసు నాయకత్వం గమనించి త్వరగా భూసంస్కరణలను అమలుచేస్తుందనే ఆశాభావాన్ని శ్రీ రాజేశ్వరరావు వ్యక్తం చేశారు.

ప్రదేశ్ రైతు మహాసభకు 62 మంది ప్రతినిధులు

ప్రకాశంజిల్లా నుండి

మార్కాపురం, మార్చి 12

ఖమ్మంలో జరుగనున్న ప్రదేశ్ రైతు మహాసభకు ప్రకాశంజిల్లా నుండి 62 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.

షెడ్యూలుకులాలకు ఆర్థిక సహాయం

భాట్టంశ్రీరామమూర్తి వెల్లడి

హైదరాబాద్ మార్చి 12

వచ్చే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలోని 12 లక్షల వెనుకబడిన షెడ్యూల్డు కులాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయ తలపెట్టినట్లు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ శ్రీరామమూర్తి సచివాలయంలో పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంలో హరిజనులకు నిర్మించ తలపెట్టిన 60 వేల గృహాలకుగాను ఈనాటివరకు 4[illegible] వేలు పూర్తిచేసినట్లు చెప్పారు.

మిగిలిన యీ గృహాలను 1972 ఆగస్టు 15 నాటికి పూర్తి చెయ్యాల్సి వుంది. అవాంతరాలు యేమి లేవని కూడ ఆయన వివరిస్తూ ప్రభుత్వం యీ విషయంలో [illegible] ఆలస్యం చేపించని కూడ ఆయన విమర్శించారు.

ప్రభుత్వం తలపెట్టిన 12 లక్షల కుటుంబాల ఆర్థిక సహాయ కార్యక్రమానికి ప్రాథమిక పెట్టుబడిగా ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 38 లక్షల రూపాయలను మంజూరు చేసింది. దీనికి తోడుగా జిల్లా పరిషత్ పంచాయితీ సమితులు హరిజనుల సంక్షేమానికి వినియోగించే 15 శాతం వుపయోగించకుండా వున్న రూ 1 కోటి యీ కార్యక్రమానికి వినియోగిస్తారని మంత్రి తెలియజేశారు. అదనంగా బ్యాంకులనుండి దీనికి నాలుగురెట్లు రుణాన్ని సేకరిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర షెడ్యూల్డు తరగతుల ఫైనాన్స్‌కార్పొరేషన్ పోషకదాతగా యేర్పాటు చేశాం.

విద్యార్థుల స్కాలర్‌షిప్పులను విద్యాసంవత్సరం ప్రారంభమైన మూడునెలల లోపుగా మంజూరుచేసి పంపిణీ చేయడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు శ్రీ భాట్టం తెలిపారు.

వచ్చే సంవత్సరం నుండి అదనంగా [illegible]000 మంది విద్యార్థులకు వసతి కల్పించే విధంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో సీట్లు అధికం చేయనున్నటుకూడ ఆయన ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ [illegible] షెడ్యూల్డు తెగల సంక్షేమ సలహా కమిటీ [illegible] షెడ్యూల్డు తెగల సంక్షేమ కమిటీ [illegible] 22 20 [illegible] సభ్యులతో నియమించింది ఈ కమిటీలలో అధికభాగం సభ్యులు లెజిస్లేటర్లు వీటికి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

పశ్చిమాసియా సమస్య

సోవియట్ వైఖరిలో మార్పేమీ లేదు

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ ప్రకటన

మాస్కో మార్చి 11

పశ్చిమాసియా ఒప్పందానికి జరిగే ప్రయత్నాలనుండి సోవియట్ యూనియన్ ఉపసంహరించుకోలేదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్ స్పష్టీకరించారు. అయితే అదే సమయంలో యీ విషయంలో అరబ్ దేశాలకు తోడ్పాటును సైతం యిస్తూనే ఉంటామని ఆయన విస్పష్టం చేశారు.

పశ్చిమాసియా సమస్యను గురించి మేము ఒక్కనిముషంకూడా ఏమరలేదు అదెప్పుడూ మా దృష్టిలోనేవుంది. అరబ్ దేశాల న్యాయ సమ్మతమైన డిమాండ్లను మేము బలపరిచాము బలపరుస్తున్నాము బలపరుస్తూనే ఉంటాము కూడా అని ఆయన ఫ్రెంచి పత్రికా ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

జెనీవా శాంతి మహాసభలో యూరప్ దేశాలు ఏమైనా ఉపయోగపడే పాత్ర వహించగలవా అని ప్రశ్నించినప్పుడు 9 యూరప్ దేశాలే కాదు మొత్తం ప్రతి ఒక్కదేశం ఉపయుక్తమైన పాత్రను వహించాలని సోవియట్ వాంఛిస్తోందని బ్రెజ్నేవ్ సమాధానమిచ్చారు.

చైనా సోవియట్ సంబంధాలు మెరుగుపడేందుకు యింక చర్యలు తీసుకోవలసింది చైనాయేనని బ్రెజ్నేవ్ అన్నారు. చైనాతో సంబంధాలను మెరుగుపరచుకోవాలన్న ఆకాంక్షను సోవియట్ యూనియన్ పదే పదే వ్యక్తపరిచిందని ఆయన అన్నారు.

అగ్రరాజ్యం అనే పదాన్ని మొదట చైనాయే కనుగొంటనీ ఆ మాటకొస్తే సోవియట్ కంటే ఎక్కువ జనాభాకలిగిన విస్తీర్ణమైన చైనా కూడా అగ్రరాజ్యమే అవుతుందని బ్రెజ్నేవ్ అన్నారు.

ప॥ గోదావరిజిల్లా ఆర్. టి. సి. యూనియన్

ఈనెల 14 న సమావేశం

హైదరాబాద్ మార్చి 12

ఎ పి యస్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ పశ్చిమగోదావరిజిల్లా శాఖ యీ నెల 14 న ఉదయం 9 గంటలకు ఏలూరులోని జూట్ లేబర్ యూనియన్ ఆఫీసులో సమావేశమవుతుంది.

అదే రోజు సాయంత్రం 3 గంటలకు డివిజనల్ మేనేజర్‌తో బస్ షెడ్యూలు రెగ్యులరైజేషన్ వగైరా సమస్యలపై చర్చలు జరుగుతాయని పశ్చిమ గోదావరిజిల్లా ఆర్ టి సి యూనియన్ కార్యదర్శి శ్రీ మారెళ్ల నరసింహారావు తెలుపుతున్నారు.

శ్రీ ఆర్ పి రంగారావు శ్రీ వై వి రావులు రెండు సమావేశాలకు హాజరవుతారు.

రైతుసంఘం అధ్యక్షుడిగా శ్రీ ఎ కె గోపాలన్

కలకత్తా మార్చి 12

ఆల్ ఇండియా కిసాన్ సభ (రైతు సంఘం) అధ్యక్షుడిగా మార్క్సిస్టు నాయకులు శ్రీ ఎ కె గోపాలన్ తిరిగి ఎన్నికయ్యారని ప్రధాన కార్యదర్శి శ్రీ హరేకృష్ణకోనార్ నేడిక్కడ ప్రకటించారు.

త్వరలోనే జరగనున్న రైతుసంఘం 22 వ మహాసభకు గోపాలన్ అధ్యక్షత వహిస్తారు.

రైల్వే కార్మికుల సమ్మె నిర్ణయం

శ్రీ చైతన్య వివరణ

విజయవాడ మార్చి 11

ఏప్రిల్ 10 వ తేదీలోగా తమ కోర్కెలను సంతృప్తికరంగా పరిష్కరించడంలో రైల్వేశాఖ విఫలమయితే ఆ తర్వాత ఏ తేదీ నుండయినా రైల్వే ఉద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభించగలరని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ కె చైతన్య నేడిక్కడ స్పష్టం చేశారు.

న్యూఢిల్లీలో ఫిబ్రవరి 27 న జరిగిన రైల్వే ఉద్యోగుల జాతీయ సదస్సులో హెచ్ యం యస్ ఎ ఐ టి యు సి సి ఐ టి యు హెచ్ యం యస్ లు అనుబంధించబడిన అన్ని జోనల్ యూనియన్ల ప్రతినిధులు హాజరయ్యారని శ్రీ చైతన్య తెలిపారు.

ఏప్రిల్ రెండవ తేదీనుండి డిమాండ్ల వారాన్ని పాటించనున్నట్లు చెప్పారు.

రైల్వే వే ఇన్‌స్పెక్టర్ ఘెరావ్

150 మంది రోజువారీ కార్మికులు నేడు రైల్వే వే ఇన్‌స్పెక్టర్ శ్రీ కె సత్యనారాయణను గంటసేపు ఘెరావ్ చేశారు.

తెనాలి విజయవాడ విభాగంలో ఇన్‌స్పెక్టర్ కొత్తవారిని పనిలోకి తీసుకుంటున్నారని నాలుగుసంవత్సరాలుగా పనిచేస్తున్న తమను విస్మరిస్తున్నారని కార్మిక ప్రతినిధులు పత్రికా విలేకరులకు తెలిపారు. పనికోసం యీ విభాగంలో ఎక్కడికి వెళ్ళటానికైనా తాము సిద్ధమేనని చెప్పారు.

భారతీయ దోమల ఆధిక్యత

మద్రాసు మార్చి 12

భారతదేశంలో దోమ ఎక్కడా ఆగకుండా 800 కి మీ (500 మైళ్ళు) ఎగురగలదు. అమెరికాలో దోమ 500 కి మీ మాత్రమే ఎగురగలదట.

గుజరాత్ పరిణామాలు

ప్రభుత్వ వైఖరికి నిరసనగా లోక్‌సభలో ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ మార్చి 11

గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన విధింపుపై ధృవీకరణ కోరుతూన్న తీర్మానాన్ని లోక్‌సభలో ఓటింగ్‌కు పెట్టబోయే ముందుగా ఇండిపెండెంటు సభ్యులు శ్రీమావలంకార్‌తో సహా ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు.

తీర్మానంపై చర్చ జరిగిన అనంతరం రాష్ట్రపతి పాలనకు పార్లమెంటు తన ఆమోదాన్ని తెలిపింది.

వత్తిళ్ళు, బలప్రయోగం లకు లొంగి రాష్ట్ర శాసనసభను రద్దుచేయడం ప్రజాస్వామ్య దీర్ఘ కాలిక ప్రయోజనాల దృష్ట్యా క్షేమకరం కాదని హోం మంత్రి శ్రీ ఉమాశంకరదీక్షిత్ ప్రకటించారు.

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడినపుడే అన్ని సమస్యలపైన నిర్ణయం గైకొనవచ్చునని ప్రభుత్వ వైఖరిని శ్రీ దీక్షిత్ గట్టిగా సమర్థించారు.

శాసనసభను రద్దు చేయాలనే ప్రతిపక్షాల డిమాండుకు సమాధానమిస్తూ శాసనసభ సభ్యులను వత్తిడిచేస్తున్నారని అవమానిస్తున్నారని ఆ భయంతో శాసనసభను రద్దుచేయడానికి నిర్ణయం గైకొనడమంటే ఈ దేశంలో వ్యక్తి స్వేచ్ఛను కాపాడటం సాధ్యంకాదని ఆయన అన్నారు.

వ్యర్థాన్ని సృష్టించడానికి నూతన వెల్లువలాంటిది విద్యార్థి ఉద్యమమని ప్రతిపక్ష సభ్యులు చేసిన వర్ణనను పేర్కొంటూ విద్యార్థులు భావవాదులు, భావోద్రేక పరులని అన్నారు కొన్నిశక్తుల వలన విద్యార్థులు తప్పుడు మార్గం పట్టారని శ్రీ దీక్షిత్ చెప్పారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి వాంఛనీయత ఆందోళనలు పనికిరావని ఆయన అన్నారు.

సాధారణ పరిస్థితిని గైకొని రావడానికి సమంజస చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని ప్రతిపక్ష సభ్యుల్ని [illegible] శ్రీ దీక్షిత్ [illegible].

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి యేర్పడిన అనంతరం శాసనసభ రద్దు విషయాన్ని పరిశీలించవచ్చునని ఆయన చెప్పారు.

అంతకుముందు లోక్‌సభలో చర్చ జరుగుతున్న సమయంలో సిండికేటు సభ్యులు శ్రీ యస్ యన్ మిశ్రా లేచి బోట్‌క్లబ్‌వద్ద శాంతియుతంగా ప్రదర్శన జరుపుతున్న 150 మంది గుజరాత్ విద్యార్థులను అరెస్టు చేశారని సభాధ్యక్షుని దృష్టికి తీసుకవచ్చారు. అసెంబ్లీ 220 కు చెందిన శ్రీయుతులు యస్ యం బెనర్జీ (కమ్యూ) కె బి [illegible] (పండి) సమరగుహా యస్ [illegible] తెలిపారు. ఆ విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

200 మంది అరెస్టు

పార్లమెంటు భవనం సమీపంలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన 200 మంది గుజరాత్ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

నవ నిర్మాణ సమితి అధ్వర్యాన గుజరాత్ శాసనసభ రద్దుకై డిమాండ్‌చేస్తూ ప్రదర్శన జరిపారు.

అహ్మదాబాద్, సూరత్ కార్పొరేషన్ల రద్దు

గాంధీనగర్ మార్చి 11

అహ్మదాబాద్ సూరత్ మునిసిపల్ కార్పొరేషన్లను గుజరాత్ ప్రభుత్వం నేడు రద్దు చేసింది.

గుజరాత్ శాసనసభ రద్దును డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ సభ్యులు ఒకరిద్దరు మినహా మిగతా వారందరూ రాజీనామాచేసినందున పై రెండు కార్పొరేషన్లను రద్దు చేశారు.

17 మంది కాంగ్రెసు శాసన సభ్యుల రాజీనామా

మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కాంతిలాల్ ఘియాతో సహా 17 మంది కాంగ్రెసు శాసనసభ్యులు తమ శాసనసభా సభ్యత్వాలకు రాజీనామాయిస్తున్న పత్రాలను ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌కు అందజేశారు.

రాష్ట్రశాసనసభను రద్దు చేయాలనే డిమాండుకు ఈ 17 మంది తోడ్పాటును ప్రకటించారు.

శాసనసభ రద్దు విషయంపై త్వరలో తుది నిర్ణయాన్ని గైకొనక పోయినపక్షంలో తమ రాజీనామాలు [illegible] సమర్పిస్తామని శ్రీ యాదవ్‌కు వారు తెలిపారు.

ఈ 17 మందిలో శ్రీ ఘియాతోపాటు [illegible] గురు మాజీ మంత్రులు ఉన్నారు.

మాజీ రెవెన్యూమంత్రి శ్రీ గంగారాం రావల్ నివాస గృహంలో శ్రీ యాదవ్ జరిపిన సమావేశానికి 20 మంది శాసనసభ్యులు హాజరయ్యారు.

ఇప్పటికి 168 మంది సభ్యులుగల శాసనసభలో 74 మంది తమ సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. అందులో 40 మంది కాంగ్రెసు సభ్యులు.

శ్రీ యాదవ్ ప్రకటన

రాజీనామాలు చేయవద్దని కాంగ్రెసు శాసనసభ్యులకు ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు.

రాజీనామాలు చేయడానికి పార్టీ అధిష్ఠాన వర్గం అనుమతి తీసుకోవలసివుంటుందని ఆయన పత్రికాగోష్టిలో చెప్పారు.

వర్తమానపరిస్థితి [illegible] పూర్తిగా [illegible] అనే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది ఎవరైనా తన ఇష్టప్రకారంగా రాజీనామా చేసినట్లయితే పార్టీ క్రమశిక్షణను ధిక్కరించినట్లేనని ఆయన అన్నారు.

ఉపసంఘం చర్చ

కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల ఉపసంఘం గుజరాత్ పరిస్థితిని నేడు చర్చించింది.

శాసనసభ రద్దు సమస్యపై వత్తిడికి లొంగకూడదని సమావేశంలో అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితి నెలకొన్న అనంతరమే శాసనసభ రద్దు విషయాన్ని పరిశీలించాలని కూడ అభిప్రాయపడ్డారు.

ఆందోళన ఉధృతికి నిర్ణయం

శాసనసభ రద్దుకు ఆందోళనను ఉధృతం చేయాలని గుజరాత్ నవ నిర్మాణ సమితికి చెందిన విద్యార్థి నాయకులు నేడు ప్రకటించారు.

శాసనసభను రద్దుచేస్తూ హోంమంత్రి పార్లమెంటులో ప్రకటిస్తారనే ఆశాభావంతో ఎదురుచూశాం కాని ప్రయోజనం లేకపోయింది అందుచేత ఆందోళనను ఉధృతం చేయడానికి నిర్ణయించుకొన్నామని ఆ ప్రకటనలో తెలిపారు.

కాల్పులు

రాళ్ళు రువ్వుతున్న సమూహాలను చెదరగొట్టడానికి రిలీఫ్ రోడ్డులోని దాలావానుమాన్ సమీపాన నేటి రాత్రి పోలీసులు కాల్పులు జరిపారు. అంతకుముందు బాష్పవాయువు ప్రయోగించారు.

రాళ్ళ విసిరిన ఘటనలో పోలీసులు గాయపడ్డారని పోలీసు అధికారులు తెలిపారు. బస్సులపై రాళ్ళు విసిరి నందువలన [illegible] ప్రయాణికులు గాయపడ్డారు.

రాజభవన్ సమీపాన నిషేధాజ్ఞలు ధిక్కరించిన 130 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

ఆహారసంస్థ నిర్వహణ వ్యయం తగ్గింపుపై నివేదిక

లోక్‌సభలో వ్యవసాయ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 11

[illegible] ఆహారసంస్థ పరిపాలనా వ్యయం తగ్గించాల్సిన [illegible] పరిశీలించేందుకు నియమించబడిన కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి త్వరలో సమర్పించగలదని భావిస్తున్నట్లు నేడు లోక్‌సభలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తెలియజేశారు.

ధాన్య సేకరణ సంస్థల [illegible] కమిటీ ఇంతకుముందే పరిశీలించిందని ఆయన చెప్పారు.

కేరళకు బియ్యం కోటా

సెంట్రల్ పూల్‌నుండి కేరళకు ఫిబ్రవరి నెలలో కేటాయించబడిన బియ్యంకంటె మార్చిలో తక్కువగా కేటాయించబడిన వనటాన్ని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఖండించారు.

ఫిబ్రవరి మార్చిమాసాలలో 70 వేలటన్నుల చొప్పున కేరళకు బియ్యం కేటాయించబడినట్లు ఆయన చెప్పారు.

కేరళ ముఖ్యమంత్రితో చర్చలు జరిపిన అనంతరం కేరళ అవసరాలను సెంట్రల్ పూల్‌లో ఆహార ధాన్యాల లభ్యమవటాన్ని దృష్టిలో వుంచుకొని యీ కేటాయింపులు జరిపినట్లు ఆయన చెప్పారు.

ఓవర్‌టైం అలవెన్సు పెరుగుదల: రాజ్యసభలో ఆందోళన

న్యూఢిల్లీ మార్చి 12

ప్రభుత్వ శాఖలలో జాతీయ బ్యాంకులలో ఓవర్ టైమ్ చెల్లింపులు పెరగటంపట్ల నేడు రాజ్యసభలో సభ్యులు ఆందోళన వెల్లడించారు.

1972 73 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రు 51 12 కోట్ల మేరకు ఓవర్ టైమ్ అలవెన్సులను చెల్లించినని ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె ఆర్ గణేష్ తెలిపారు. ఓవర్ టైమ్ అలవెన్సును చెల్లించడాన్ని నిలిపివేయాలన్న సభ్యుల డిమాండ్‌ను ఆయన తిరస్కరించారు.

శ్రీ ఎ జి కులకర్ణి తదితరులకు మంత్రి సమాధానం చెపుతూ అవసరమైన సందర్భాలలోనే ఓవర్ టైమ్ అలవెన్సు చెల్లించే విధంగా గట్టి చర్యలు తీసుకోవడం అవసరమని ప్రభుత్వం అంగీకరిస్తున్నదని, అయితే ఉద్యోగులతో ఒక ఒప్పందానికి రాకుండా ఓవర్ టైమ్ అలవెన్సును రద్దు చేయడం సాధ్యం కాదని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులలో కొన్ని వర్గాల వారికి మాత్రమే ఓవర్ టైమ్ అలవెన్సు సౌకర్యం వర్తిస్తుందని మంత్రిచెప్పారు.

ఓవర్ టైమ్ ఒక కుంభకోణంగా తయారైందని శ్రీ కులకర్ణి చేసిన విమర్శను మంత్రి తిరస్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులు పని గంటలలో పని చేయడం లేదన్న అభిప్రాయం వుందని శ్రీ కృష్ణకాంత్ చేసిన ఆరోపణను మంత్రి తిరస్కరించారు.

మొత్తం రు 51 కోట్లలో రు 22కోట్లను రక్షణ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు, రైల్వే ఉద్యోగులకు రు 8 6 కోట్లు, తంతి తపాలాశాఖ ఉద్యోగులకు రు 12 కోట్లు చెల్లించడం జరిగిందని అన్నారు. జాతీయ బ్యాంకులు 1973 లో రు 12 22 కోట్ల మేరకు ఓవర్ టైమ్ అలవెన్సును చెల్లించాయని అన్నారు.

ప్రదేశ్ వైద్యోద్యోగుల యూనియన్ కార్యవరం

హైదరాబాద్, మార్చి 12

ఆంధ్రప్రదేశ్ వైద్యోద్యోగుల [illegible] మహాసభ ఈ క్రిందివారిని ఆఫీసు బేరర్లుగాను 81 మందిని సమితి సభ్యులుగాను ఎన్నుకున్నది.

గౌరవాధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షులు శ్రీ కె గురుమూర్తి ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె అప్పారావు (ఏలూరు) బి జీవరత్నం (కడప), ఆర్ మోహనరావు (ఖమ్మం) శ్రీమతి బి యశోద (విశాఖపట్నం)

ప్రధాన కార్యదర్శి శ్రీ జి రామచందర్ (హైదరాబాదు) కార్యదర్శులు శ్రీయుతులు రాజమల్లయ్య (హైదరాబాదు) యస్ బాబూరావు (విశాఖపట్నం) బి ఎస్ పి దయానంద్ (కరీంనగర్) ఒక స్థానం గుంటూరుకు ఖాళీగా వుంచబడింది కోశాధికారిగా శ్రీ మొహమ్మద్ ఉస్మాన్‌అలీ (హైదరాబాదు) యూనియన్ కేంద్ర కార్యాలయాన్ని విశాఖపట్నంనుండి హైదరాబాదుకు మార్చాలని కూడా మహాసభ తీర్మానించింది.

జూనియర్ డాక్టర్ల సమ్మె పరిష్కృతికి ఒప్పందం

న్యూఢిల్లీ మార్చి 12

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్ సింగ్ సమ్మె చేస్తున్న ఢిల్లీ జూనియర్ డాక్టర్ల మధ్య నిన్నరాత్రి జరిగిన సమావేశంలో వేతన స్వరూపం నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్సులపై పరిష్కారం కుదిరింది.

అయితే సమ్మెలో పాల్గొన్నవారిపై తీసుకున్న చర్యలు ఉపసంహరణ సమ్మె కాలానికి వేతనాలు చెల్లింపు ఈ రెండు సమస్యలు పరిష్కారం కాలేదని ఇది ఒప్పందంపై సంతకాలు చేయడానికి అవరోధంగా వుందని తెలుస్తున్నది.

చర్చలలో ఆరోగ్య శాఖ మంత్రికి వైద్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ శ్రీ జె డి శ్రీ వాత్సవ సహాయపడ్డారు. నేడు మొత్తం 7 గంటలపాటు చర్చలు జరిగాయి. జూనియర్ డాక్టర్లు గత 70 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.

కరీంనగర్‌జిల్లాలో ఎండిపోతున్న పైర్లు

విద్యుత్, కిరోసిన్ కొరత మూలంగా

హైదరాబాద్ మార్చి 12

కరీంనగర్‌జిల్లాలో వ్యవసాయ కార్యక్రమాలకు విద్యుత్ సక్రమంగా సరఫరా కానందువల్ల ఆయిల్ ఇంజన్లకు కిరోసిన్ లభించక పోవడంవల్ల పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది రైతాంగం ఆందోళన చెందుతున్నది.

జిల్లాలో ఈ సంవత్సరం నీటికొరత వుండదనే ఉద్దేశంతో రైతులు రెండవ పంటకు పెద్దగా పెట్టుబడులు పెట్టారు. యూరియా 250 రూపాయల చొప్పున బ్లాకులో కొని ఎరువులు వేశారు. చివరకు పైరు కంకి వేస్తున్న సమయంలో విద్యుత్ కొరత కిరోసిన్ కొరత తీవ్రంగా ఏర్పడింది. సిరిసిల్ల కరీంనగర్, ప్రాంతాలలో ఈ నెల ఒకటవ తేదీనుండి విద్యుత్ సరఫరా లేదు.

అలాగే ఆయిల్ ఇంజన్లకు కిరోసిన్ సరఫరాలేదు. బ్లాకులో బారెల్ రు. 300 చొప్పున అదికూడా కొంతమందికి మాత్రమే అయిదు పదిలీటర్లు దొరుకుతున్నది.

ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి మల్లయ్య నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.

స్పోర్ట్స్ కౌన్సిల్‌కు మరింత ఆర్థిక సాయం

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్ మార్చి 11

స్పోర్ట్సు కౌన్సిల్‌కు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ ఆర్థిక సాయం అందజేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ సూచనప్రాయంగా వెల్లడించారు.

తనకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ తన ఖర్చుల నిమిత్తం లాటరీ ప్రారంభించాలని సూచించారు.

ఎస్సో బిల్లుఆమోదం

న్యూఢిల్లీ మార్చి 12

కమ్యూనిస్టు పక్ష నాయకులు భూపేష్ గుప్తా సనత్‌కుమార్ రహాలు ప్రతిపాదించిన అనేక సవరణలను తిరస్కరించిన అనంతరం ఎస్సోబిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

గతవారం లోక్‌సభ యీ బిల్లును ఆమోదించింది.

నష్టపరిహారాన్ని ఒక్క రూపాయికి కుదించడానికీ దాని చెల్లింపును అమెరికా డాలర్లలోగాక మన రూపాయిల్లో చెల్లించడానికీ శ్రీ భూపేష్ రెండు సవరణలు తెచ్చారు. రెండూ వీగిపోయాయి.

సవరణలపై పెట్రోలియం మంత్రి శ్రీ డి కె బారువా సమాధానమిచ్చారు. దేశంలోని అన్ని విదేశీయూనిట్ కంపెనీలను తగిన సమయంలో స్వాధీనం చేసుకుంటామన్నారు. "ఈ విషయంలో నిర్దిష్ట పథకాన్ని అనుసరించనివ్వండి" అని అన్ని విదేశీకంపెనీల జాతీయకరణను కోరిన సభ్యులను ఆయన కోరారు.

కొత్త పద్ధతి వచ్చాక ఎస్సోలోని అత్యున్నతాధికారులకున్న వేతనాలను ఎంతవరకూ ఉంచవచ్చునన్న విషయం పరిశీలిస్తామని భూపేష్‌కు మంత్రి తెలిపారు.

లోక్‌సభకు అనుబంధ పద్దుల బిల్లు సమర్పణ

న్యూఢిల్లీ మార్చి 12

1973 74 ఆర్థిక సంవత్సరానికి రు 866 63 కోట్ల అనుబంధ పద్దు బిల్లును రెవిన్యూ మంత్రి శ్రీ కె ఆర్ గణేష్ నేడు లోక్‌సభకు సమర్పించారు.

భారత పత్రికలకు ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ మార్చి 12

భారత పత్రికలు నిర్వహిస్తున్న పాత్రను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడు ప్రశంసించారు. భారత పత్రికలు పరిశీలకులుగా రిపోర్టర్లుగా తమ వంతు పాత్రను నిర్వహించటంలోనే పరిమితం పెట్టుకోక ప్రజలను చైతన్యవంతులను చేసే కర్తవ్యాన్నికూడా నిర్వహిస్తున్నాయని అన్నారు.

ఫ్రీ ప్రెస్ జర్నల్ గ్రూపు పత్రికలకు చెందిన గుజరాత్ దినపత్రిక "జనశక్తి" 25 వ వార్షికోత్సవం సందర్భంగా పంపిన సందేశంలో ప్రధాని పై విధంగా తెలియజేశారు.

ప్రజాస్వామ్యం పునాదులను పటిష్ఠవంతం చేయడంలో వార్తా పత్రికలకు ఇంకా బాధ్యత వుందని అన్నారు.

స్వాతంత్ర్య ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని తక్షణ సమస్యలను ప్రజలు [illegible] విధంగా పత్రికలు కృషిచేయాలని అన్నారు.

మత తత్వం ప్రాంతీయతత్వం సంకుచిత [illegible] అన్నిరకాల వాంఛనీయత చర్యలు సంఘ వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా పత్రికలు పోరాడాలని అన్నారు.

కావలెను

మంచి కండీషనులో నున్న ఎలక్ట్రోనిల్ ప్లేటింగ్ పరికరములు మాకు కావలెను

అడ్రసు శ్రీ యోగినివాసా ఇంజ నీరింగ్ వర్క్సు షాప్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి దగ్గర నల్లగొండ



Raka PENS & BALL PENS

MANUFACTURED BY

ASHOK TRADING CO
35A, BOMBAY TIMBER MARKET
REAY ROAD, BOMBAY 10

REQUIRED STOCKISTS IN EVERRY CITY

జాండ్రపేట సదస్సుకు 50 మంది ప్రతినిధులు

నెల్లూరు మార్చి 1?

జాండ్రపేటలో ఇటీవ అఖిలాంధ్ర చేనేత సదస్సుకు నెల్లూరు జిల్లా నుండి 50 మంది ప్రతినిధులను పంపాలని ఈ నెల 10న జరిగిన జిల్లా చేనేత సంఘ కార్యకర్తల సదస్సు నిర్ణయించింది

సదస్సుకు శ్రీ పెండెం రామమూర్తి అధ్యక్షత వహించారు సదస్సులో శ్రీయుతులు దశరథ రామయ్య, మెట్ట వీరయ్యలు ప్రసంగించారు జిల్లా ఆర్గనైజింగ్ కమిటీకి తాత్కాలికంగా ఈ క్రిందివారు ఎన్నికయ్యారు

శ్రీయుతులు పి దశరథరామయ్య (కన్వీనరు) యం పార్థసారధి తాళ్ళ రమణయ్య కటారి శేషయ్య వముజాల వెంకయ్య వముజాల వీరయ్య మల్లూరు చినరమణయ్య పెండెం రామమూర్తి వృధివి నరసయ్య కాసా గురవయ్య యర్రా రామయ్య పెండెం శంకరయ్య కన్నా క్రిష్ణయ్య మార్కాపురం రామయ్య మరి ఒకరిని కో ఆప్టు చేసుకొనుటకు నిర్ణయించడమైనది

మధుబని ఉప ఎన్నిక

గఫూర్ గెలుపు తెరవెనుక గాథ

(విశాలాంధ్ర పాట్నా విలేకరి)

మధుబని ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు కార్యక్రమాలను ప్రజలు అంగీకరించారని సంతోషం ప్రకటించడం ద్వారా కాంగ్రెస్ నాయకులు మునుపటి పార్లమెంటరీ ఉపఎన్నికలో కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయిందన్న విషయాన్ని మరుగుపరుచుకుంటూ తమను తామే మోసగించుకోవటానికి ప్రయత్నిస్తున్నారు

మధుబని సంఖ్యలో ఉపఎన్నికలు ఒకే సారి జరిగాయి గిరిజన నియోజకవర్గమైన దుంపిలో ఓటు కాంగ్రెస్‌పార్టీని తిరస్కరించి తన ప్రతినిధిగా జార్ఖండ్ పార్టీ నాయకుడైన ... యస్ ... పోటాను ఎన్నుకున్నారు కాంగ్రెస్‌ను మూడవ స్థానానికినెట్టి జనసంఘ్ రెండవ స్థానాన్ని ఆక్రమించుకున్నది

కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలంగా మధుబని ఓటర్లలో వెల్లువ సృష్టించిన అవే ప్రభుత్వ విధానాలు కార్యక్రమం దుంపి పార్లమెంటరీ నియోజక వర్గంలోని ఓటర్లలో కాంగ్రెసు వ్యతిరేక వెల్లువను ఎలా సృష్టించిందో ప్రజలకు అర్థం కావడం కష్టమే

అధికారపార్టీ ఒక ఎన్నికలో గెలుపొందా లని నిర్ణయించుకున్నపుడు అది ఓటర్ల అభిప్రాయంతో నిమిత్తం లేకుండానే గెలుచుకో గలదని మధుబనిలో జరిగిన ఘటనలవల్ల స్పష్టమైంది అందుకు చేయవలసిందల్లా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడమే

మధుబనిలోని కాంగ్రెస్ ఎన్నికల ఏజెంట్లుకాంగ్రెస్‌అభ్యర్థిగెలుపుకు తమకుగల అన్నిరకాలశక్తి సామర్థ్యాల్ని ప్రదర్శించారు అందువల్లనే శ్రీ అబ్దుల్ గఫూర్ విజయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన వింతైన వ్యాఖ్యలకు రాష్ట్రంలోని ప్రజాతంత్ర శక్తులు తీవ్ర అభ్యంతరాలు వెలిబుచ్చాయి కమ్యూనిస్టుపార్టీ తోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలు మధుబనిలో ఎన్నికలను లాయలాయం చేశారని విమర్శించాయి

బీహార్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జగన్నాథ సర్కార్ ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ యిలా అన్నారు

అవినీతి, దగా

మధుబనిలో పెద్ద మెజారిటీతో గెలిచానని చెప్పుకునే అర్హత బీహార్ ముఖ్యమంత్రికి లేదు ఎందుచేతననగా యీ మెజారిటీ తప్పుడు పద్ధతులు వల్లనూ అంగబలం తోనూ మోసమూ గూండాయిజం పెద్ద ఎత్తున అధికార యంత్రాంగ దుర్వినియోగం వల్ల సృష్టించబడింది అధికారంలో నిలువటానికి యింతటి హేయమైన అవినీతికర పద్ధతులను ఆశ్రయించినవ్యక్తికీ అవినీతికి వ్యతిరేకంగా పోరాటే దీయుడనని చెప్పుకునే ఎటువంటి అర్హతా వుండదు

కమ్యూనిస్టు నాయకులు ముక్కుసూటిగా ఒకప్రశ్న అడిగారు - ఈ విధంగా ఎన్నికల తారుమారును ప్రజలు ఎంతవరకు భరిస్తారు విచ్చలవిడిగా జరిగిన అవినీతివల్లనూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తలక్రిందులు చేయటం ద్వారానూ సృష్టించబడిన కృత్రిమ మెజారిటీ ప్రజలలో రగులుతున్న అసంతృప్తి జ్వాలలను చల్లార్చ గలదా?

30 కి పైగా పోలింగ్ బూత్‌లను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ యంత్రాంగం సహాయంతో స్వాధీనం చేసుకున్నారని రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష నాయకులు శ్రీ సునీల్ ముఖర్జీ అన్నారు

పోలింగ్ సందర్భంగా గతంలో ఎన్నడూ లేనటువంటి కొన్ని చర్యలను ప్రభుత్వం తీసుకున్నందువల్ల ఎన్నికలను తారుమారు చేయుటానికి పథకం ప్రకారం కుట్ర పన్నారనే ఆరోపణ మరింత బలపడుతున్నది పోలింగుకు 36 గంటలు ముందుగా మధుబనికి అన్ని రైలు రోడ్డు రవాణాను రద్దు చేయటం జరిగింది పోలింగ్ సందర్భంగా ఒక నియోజకవర్గం మిగతాదేశంతో పూర్తిగా వేరు చేయబడటం మన దేశంలో యిదే ప్రప్రథమం

రాకపోకలను రద్దుచేయకముందు నియోజకవర్గంలోకి దిగుమతి చేయబడ్డ బయటివారి సహాయంతో ఎన్నికలను తారుమారు చేయటానికిగాను కాంగ్రెస్ బరితెగించిచేసిన చర్యయిదని ప్రతిపక్ష పార్టీలు వర్ణించాయి

ప్రతిపక్ష పార్టీలేకాదు స్థానిక పత్రికలు కూడా ఈ చర్యను విమర్శించాయి ఈ సమస్యపై సెర్చిలైట్ వ్యాఖ్యానిస్తూ యిలా అంది ఈ నియోజకవర్గానికిబయ్యలు రైళ్ళ రాకపోకలను నిలిపివేయాల్సిన అవసరంలేదు ఇది ప్రజలలో అనుమానాలను మాత్రమే సృష్టించింది ప్రధానమంత్రికి ఉత్తరప్రదేశ్ ఎంత ప్రధానమైనదో ఉన్నత స్థానంలో వున్న ఒకరికి మధుబని కూడా అంత ప్రధానమైనట్లుగా కనిపించింది (ఫిబ్రవరి 28)

ఓటర్లను గందరగోళ పరచిన ఫోర్జరీ కరపత్రాలు

మధుబని ఎన్నికలో గెలుపొందటానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వనరులను కాంగ్రెస్‌పార్టీ వినియోగించుకోవటమే కాకుండాఓటర్లనువక్రమార్గం పట్టించటానికి అవినీతిసగాలకు పాల్పడి అజేయమైనకమ్యూనిస్టు అభ్యర్థి అవకాశాలను దెబ్బతీసింది పోలింగ్‌కు కొన్ని గంటలు ముందుగా కమ్యూనిస్టుపార్టీ పత్రిగా ప్రచురించబడిన ఒక మోసపు కరపత్రం విరివిగా పంచబడింది అందులో శ్రీ అబ్దుల్ గఫూర్‌కుఅను కూలంగా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని ఉపసంహరించుకున్నారని కాంగ్రెస్ అభ్యర్థికి బలపరుచాలని ప్రకటించబడింది

కమ్యూనిస్టు అభ్యర్థి ఎన్నిక నిలిచిన ఓటర్లలో గందరగోళం ఏర్పడటానికి ఈ మోసపు కరపత్రం ప్రధాన కారణం దీనివల్ల పార్టీ ఓటు చాలా తగ్గిపోయాయి

ఇటువంటి మోసపు ఎత్తుగడ ఒక కాంగ్రెసే కాదు ఇం... ఎదె ... అభ్యర్థిని బలపరుస్తున్న యస్ యస్ పి జనసంఘ్ ఎండికేట్ ముఠా కూడా ఎన్నింది ఇండిపెండెంటు అభ్యర్థిని బలపరుస్తూ ఆయనకే ఓటు చేయాల్సిందిగా కమ్యూనిస్టు పార్టీ కోరినట్లు ఒక మోసపు కరపత్రాన్ని పంచాయి

ఈ నీతి అక్రమ పద్ధతులద్వారా ఎన్నికలో గెలుపొందిన తరువాత యిపుడు కాంగ్రెస్ ప్రముఖ నాయకుల్లో కొందరు కమ్యూనిస్టు పార్టీతో అన్ని రకాల సంబంధాలు త్రెంచుకోవాలని చూస్తున్నారు శ్రీ యల్ యన్ మిశ్రా సోదరుడైన విద్యుత్ శాఖా మంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా కమ్యూనిస్టుపార్టీని ప్రథమశత్రువుగా వర్ణించినట్లు చెప్పబడుతున్నది

ఈ వ్యాఖ్యపట్ల బీహార్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జగన్నాథ్‌సర్కార్ తీవ్ర అభ్యంతరం చెపుతూ కమ్యూనిస్టు పార్టీని ప్రథమ శత్రువు- పేర్కొని శ్రీ జగన్నాథ్‌మిశ్రా కేవలం తన వాస్తవమైన మిత వాద స్వరూపాన్ని బయటపెట్టుకున్నారు గత నాలుగైదు సంవత్సరాలుగా వున్న యీయన గోముఖవ్యాఘ్ర స్వభావం యిపుడు బద్దలైంది ముఖ్యమంత్రికి అనుకూలంగా కమ్యూనిస్టు అభ్యర్థి ఉపసంహరించుకుంటున్నట్లు కమ్యూనిస్టుపార్టీ పేరుతో మోసపు కరపత్రం వేసిన మనుషులు యితడు కాదా ! అని ప్రశ్నించారు

నోటీసు

మహారాజశ్రీ
కొత్తగూడెం డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో
O S 42 of 72

Between
చిత్తూరు రాజా — వాది
V/s
గోపిశెట్టి రామయ్య —ప్రతివాది

To
శ్రీ గోపిశెట్టి రామయ్య S o బొర్రయ్య
R/o రంగాపురం బంజరు గొరవరం H/o
కొత్తగూడెం తాలూకా ఖమ్మంజిల్లా వారికి

వాది పరిహారం కోరుచూ మీపై పై కోర్టులో దావా వేసినారు సదరు దావాలో మీరు హాజరగుటకు ది15-3-1974వ తేదీన ఉదయం 11 00 గంటలకు వేసినారు మీరు హాజరు కానియెడల మీ పరోక్షమందు విచారణచేసి తీర్మానించబడును

బై ఆర్డర్
హరి సుబ్బారావు,
వాది తరపున న్యాయవాది
కొత్తగూడెం, 11-3-74

టెండరు నోటీసు

పెడన గ్రామ పంచాయతీ (కృష్ణా జిల్లా)

1974 75 సంవత్సరమునకు పెడన గ్రామపంచాయతీకి కావలసిన ఈ దిగువ అయిటములలో చూపబడినవి సప్లయి చేయుటకుగాను సీలు వేయబడిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 25-3-74 వ తేదీ సోమవారము సాయంత్రం 3-0 గంటలవరకు తీసుకోబడి ఆ దినమే సాయంత్రం 4 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు పరిశీలన్మోము తెరువబడును గాన టెండర్లు పంపుకోగోరువారు ప్రతి అయిటమునకు ఎదురుగా చూపబడిన టెండరు డిపాజిట్ చెల్లించి, రశీదు టెండరు దరఖాస్తుకు జతపరచి పంపుకోవలెను సప్లయి చేయవలసిన వస్తువుల వివరములు తూములు వరలకు సంబంధించిన స్పెసిఫికేషనులు యితర షరతులు పంచాయతీ ఆఫీసునుండి తెలుసు కోవచ్చును సిమెంటు తూములు ప్రభుత్వ అనుమతిపొందిన కంపెనీల నుండి ప్రభుత్వ అనుమతి ఉత్తర్వు నకలును జతపర్చిన టెండర్లు మాత్రమే స్వీకరించబడును

అయిటం నెం	అయిటం వివరము	టెండరు దరావతు మొత్తం
1.	బ్లీచింగ్ పౌడరు సప్లయి చేయుట	రూ 100 00
2.	కార్పరేషన్ సామానులు సప్లయి చేయుటకు	50 00
3.	వీధి లైట్లకు బల్బులు, ట్యూబులైట్లు సప్లయి చేయుటకు	100 00
4.	సిబ్బందికి యూనిఫారం దుస్తులు సప్లయి చేయుటకు	50 00
5.	సిమెంటు తూములు సప్లయి చేయుటకు	100 00
6.	4 ఇం తయారీదారు సిమెంటు వరలు సప్లయి చేయుటకు	100 00
7.	నైట్ సాయిల్ బండికి ఉన్నపోతును సప్లయి చేయుటకు	50-00

(సం) టి దేవరాజమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
పెడన గ్రామ పంచాయతీ 7 3 74

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి.డబ్ల్యు. డి భవన, రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం 36-D 3-73/74 తేది 26-2-74

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు, పి డబ్ల్యు డి భవన రహదార్ల శాఖ, కాకినాడ వారిచే సీలు వేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ పి డబ్ల్యు డిలో నమోదు చేయబడిన పనుల కేటగిరీ పరిగణింపబడిన తరగతికి చెందిన కంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీల వద్దనుండి కోరబడుచున్నవి టెండర్లు ది 10-4-74 తేదీ సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొనబడును అదేరోజున 3-30 గంటలకు టెండర్లు తెరువబడును

[illegible]	పని పేరు	ప్రథమ దరావత్తు సొమ్ము: బలానులేక డిమాండు డ్రాఫ్టు	ప్రథమ దరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ	[illegible]	[illegible]	[illegible]	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1.	రాజవరము పొదలాడరోడ్డు కి.మీ 51 నుండి 61వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	రూ 1550/-	రూ 1050/	కాకినాడ	రూ పై 51-60	6 మాసములు	మూడవ తరగతి మరియు ఆపై తరగతి కంట్రాక్టర్లు
2.	భీమవరం - పాలకొల్లు రోడ్డులో కి మీ 18 00 నుండి 23 00 వరకు పేరింగుకోట్ వేయుటకు	2800/	1900/	స్పెషల్ డివిజను భీమవరం	51-50	6 మాసములు	మూడవ తరగతి మరియు ఆపై తరగతి కంట్రాక్టర్లు

2 టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను ది 30-3-74 వ తేదీ వరకు తీసుకొనబడును

3 టెండరు షెడ్యూలు అదిదు గవర్నమెంటు గెజిటులో "పి డబ్ల్యు III అదర్ రెమిటెన్స్"అనుకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమ చేసి చలాను రిజిస్ట్రేషన్ తాలూకు ధృవ పత్రము నకలుతో కూడా పంపవలెను క్రాసు చేసిన డిమాండు డ్రాఫ్టులు కాని పోస్టలు ఆర్డర్లుగాని పై సూచరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వారి పేర అనుకట్టి జతపరచినా అమోదించబడును

4 టెండరు పత్రముల కొరకు దరఖాస్తు 30-3-74 లోగా పంపిన వారికి 3-4-74 నుండి ఆఫీసు పని చేయు దినము లో 10-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు డి భవన రహదార్ల శాఖ కాకినాడ వారి ఆఫీసులో లభ్యమగును టెండరు పత్రములు పోస్టుద్వారా పొందగోరువారు అప్లికేషనుతో బాటు 25 సెం మి x 40 సెం మీ పైజు ఖాళీ కవరుపై తగినగు స్టాంపులు అంటించి చిరునామా వ్రాసి జతపరచినచో పంపబడును పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనైననూ చేరకపోయినయెడల లేక ఆలస్యమైననూ సూపరింటెండింగు ఇంజనీరు వారికి ఎట్టి బాధ్యత లేదు

5 సూపరింటెండింగు ఇంజనీరు వారు ఏ కారణమును తెలుప నవసరము లేకయే ఏ టెండరునైననూ తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు

ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమ చేసిన సొమ్ము వాపసు చేయబడదు

టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు
పి డబ్ల్యు డి భవన రహదార్ల శాఖ కాకినాడ

అస్సాంలో కమ్యూనిస్టు నాయకుని ఘోర హత్య

కాంగ్రెసు భూస్వామి దురాగతం

షిల్లాంగ్, మార్చి 11

అస్సాంలో, కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు బిహారామ్‌సిరోమ నల్బరి సబ్ డివిజన్ భూస్వామి అతని మద్దతుదార్లు హత్య చేశారు

ఈ దారుణఘటన గతనెల 8న జరిగింది. 10 బీఘాల భూమి (2౧ ఎకరాలు)ని దున్నుకుంటున్న కౌలుదార్లను బలవంతంగా ఖాళీ చేయించడానికి ఆ భూస్వామి చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నాడు- వాస్తవానికి ఆ భూమి కౌల్దార్ల స్వాధీనంలోవుంది ఫిబ్రవరి 8 న 30 మంది కౌల్దార్లు ఆ భూమి దగర కెళ్ళారు బిహారామ్‌సిరో ఎలాగో తప్పించుకొనుండి విడివడి పోయాడు అదనుచూసిన 60మంది గూండాలు అతనిపై విరుచుకుపడ్డారు ఇనుప కడ్డీలు సైకిల్ చైన్‌లు ఇతర ఆయుధాలతో దారుణంగా బాదారు

ఆ భూస్వామి ఈసారికదాడిని ప్రత్యక్షంగా జరిపిందాడు అతను కాంగ్రెస్ వాది అని తెలుస్తోంది తర్వాత అతన్ని, అతని మనుషుల్ని పోలీసులు అరెస్టుచేశారు చిత్రమేమంటే కొందరు కౌల్దార్లను కూడా వాళ్ళు అరెస్టుచేశారు

గృహదహనాలు

ఉత్తర గౌహతిలో అద్దెఇళ్ళలో ఉంటున్న పేదలను ఖాళీచేయించడానికి భూస్వాములు వాళ్ళ ఏజంట్లు ఆ యిళ్ళకు నిప్పుపెట్టారని మరోవార్త

బిహారామ్ హత్య విషయంలో ప్రత్యక్ష పరిశీలన జరపడానికి అస్సాం రైతుసంఘ అధ్యక్షులు శ్రీ దిరేశ్వర కాలితా అతాగ్రామానికి వెళ్ళారు బిహారామ్ మృతికి నల్బరి సబ్‌డివిజన్ కమ్యూనిస్టు సమితి శ్రద్ధాంజలి ఘటించింది భూస్వాముల హత్యాకాండను తీవ్రంగా విరసించింది

లేఖలు

పోలీసువారి అసత్య ప్రకటనలు

మహాశయా !

దాదాపు సంవత్సరం ఆరు మాసాల నుండి నేను నక్సలైట్ పార్టీని విడిచిపెట్టి భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని అంగీకరిస్తూ అందులోచేరి వ్యగ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవితం గడుపుకుంటున్నాను వ్యవసాయం చేసుకుంటున్న నన్ను పోలీసులు అరెస్టు చేసి అడవులో గాలింపు సందర్భంగా పట్టుకున్నామని ప్రకటించడం చాలా ఆశ్చర్యకరం కోదసీయంకూడా

మైదాన ప్రాంతం నుండి వచ్చిన పెటీ బూర్జువా మేధావులు తమ స్వార్థంకోసం శ్రీకాకుళం జిల్లాలో నక్సలిజంపేర వ్యక్తిగత హింసావాదాన్ని ప్రారంభించి గిరిజనులను గిరిజన సంఘ కార్యకర్తలను పోలీసు నిర్బంధానికి గురిచేశారు ఈ నిర్బంధాలకు తట్టుకోలేక కొందరు గిరిజనులు రక్షణకోసం నక్సలిజం వైపు ఆకర్షించబడ్డారు ఈ దుందుడుకు వాదంలోని ప్రమాదాన్ని గుర్తించిన తరువాత ఈ విధానం పరమైనది కాదని వారితో విభేదించి గిరిజనులంతా భారత కమ్యూనిస్టుపార్టీలో చేరిన విషయం కూడా అందరికీ తెలిసినదే కావున ప్రభుత్వం గిరిజనులను జైళ్ళలోపెట్టి హింసించి వారిలోగల విశ్వాసాన్ని పన్నగిల్ల చేయటం సరికాదని నకలైటు పార్టీతో నాకు సంబంధంలేదని నన్ను అరెస్టు చేసిన తీరును ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను

ఇట్లు
కూరంగి చక్రపాణి

విజయవాడ-నర్సాపూర్ రైలు బళ్ళు

మహాశయా !

విజయవాడ నుండి నర్సాపురం సరాసరి వచ్చిపోయే పగలు రైళ్ళు 49౦ 446 లను బొగ్గు కొరత పేరుతో రద్దు చేశారు అందువలన సరాసరి వచ్చిపోయే ప్రయాణీకులకు చాలా యిబ్బంది ఏర్పడింది ఇప్పుడు బొగ్గు సరఫరా పరిస్థితి కొంత మెరుగైనందున ఆ బళ్ళను పునరుద్ధరించడానికి రైల్వే సంబంధ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను

ఎ ఆర్ రావు
విజయవాడ

క్రాస్‌బార్ ఎక్స్ఛేంజ్ పనితీరుపై అసంతృప్తి

న్యూఢిల్లీ మార్చి 11

క్రాస్‌బార్ ఎక్స్ఛేంజ్ విస్తరణ పనితీరు సంతృప్తికరంగా లేనివిషయం నిజమేనని కమ్యూనికేషన్ల స్టేట్‌మంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు రాజ్యసభలో అంగీకరించారు

దేశ పరిస్థితులకు అవసరాలకు అనుగుణమైన టెలిఫోన్‌ఎక్స్ఛేంజ్ విధానాన్ని సిఫారసు చేయడానికి త్వరలోనే ప్రత్యేక కమిటీ కొకదానిని నియమించనున్నామని ఆయన చెప్పిండారు

సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు

క్రాస్‌బార్ ఎక్స్ఛేంజి విధానం పనితీరును మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

మొత్తం దేశంలో టెలిఫోన్లకు దరఖాస్తులు పెట్టుకున్నవారి సంఖ్య 4 లక్షల 70 వేలదాకా వున్నదని అయిదవ ప్రణాళిక కాలంలో బొంబాయిలో లక్ష 5 వేల టెలిఫోను ఢిల్లీలో 17 వేల టెలిఫోను అదనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు

టెలిఫోన్ అద్వైజరీ కమిటీ ఏర్పాటు అంశం పరిశీలిస్తున్నారని శ్రీ ఎ. బి బలకృష్ణ శ్రీ దామోదర్ ధినాయక్ లు విమర్శించారు

పై కమిటీలోని కొంత మంది సభ్యులు కాంగ్రెస్ ఆచ్చువేశారని శ్రీ కులకర్ణి అన్నారు

టి. వి. యస్. పాసింజరు కారు ప్లాంట్

దేశం నేడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఈ సమయంలో వాహనాలను నడపటానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోవలసిన అవసరం ప్రాధాన్యత ఎంతో పెరిగింది దీనిలో భాగంగానే టి వి యస్ వారు రూపొందించిన పాసింజరు కారు ప్లాంటు ఉపయోగానికి అనువైనదిగా నిరూపించబడింది ఈ పద్ధతిలో గ్యాస్‌ఉత్పత్తికి బొగ్గు ఉపయోగంగా వాడుకునేఏర్పాట్లున్నాయి

కారు వెనుక భాగాన్ని కొద్దిగా పొడిగించి దానిపై ఈ సెట్‌ను బిగించవచ్చు ఇందులో జనరేటరు కూలర్ రెండు ఫిల్టర్లు అనే మూడు ముఖ్యమైన భాగాలు వుంటాయి ఈ పరికరంలో 30 నుండి 40 కిలోల బొగ్గువేసి దాదాపు 80 నుండి 90 కిలోమీటర్లవరకు ప్రయాణం చేయవచ్చు గ్యాసు ఉత్పత్తి పరికరం సక్రమంగా పనిచేయటమన్నది పూర్తిగా బొగ్గు నాణ్యతపైననే ఆధారపడి వుంటుంది ఒక అంగుళం పరిమాణంలోవుంటి అందులో రాళ్లు యిసుక యితర చెత్తచెదారంలాంటివి ఏమీ వుండకూడదు అంతేకాదు ఈ పరికరంలోని గ్యాస్‌కెక్స్ అన్నీ పూర్తిగావాయు నిరోధకమైనవిగా వుండేటట్లు చూసుకోవాలి ఉత్పత్తి అయిన గ్యాస్ ఏ మాత్రం లీక్ కాకుండా చూసుకోవటంలో జాగ్రత్త వహించాలి దీనివల్ల ఎటికరంలో ఉష్ణోగ్రత పెరిగిపోవటమే కాకుండా చెడిపోతుందికూడా పరికరంలోని ఫిల్టర్లను శుభ్రపరుచుకోటం అవసరం

కారు షెడ్డులాంటి మూసివేయబడివుండే చోట్ల ఈ ప్లాంటుగల కారు ఇంజనును చాలాసేపు "ఆన్" చేసి వుంచకూడదు ఎందుచేత ననగా ఉత్పత్తి అయ్యే గ్యాసు ప్రమాదకరమైనది

ఈ ప్లాంటులుగల కారువుండే గ్యారేజీలు బిల్డింగులకు సరైన వెంటిలేషన్ కిటికీలు అవసరంగా ద్వారాలు వుండాలి

వేతనాల సవరణకు విజ్ఞప్తి

స్టేట్ బ్యాంక్ సూపర్వైజరీ సిబ్బందిచే

హైదరాబాద్ మార్చి 11

తమ వేతనాలను కరువుభత్యాన్ని గత జనవరినుండి సవరించాలని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ యూపర్వైజరీ అధికారుల అసోసియేషన్ డిమాండ్ చేసింది

అసోసియేషన్ 8 వ జనరల్‌బాడీ సమావేశం నిన్న గుంటూరులో జరిగింది ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్‌బ్యాంక్ బ్రాంచీ ను ప్రస్తుతమున్న 1200 నుంచి 2 వేలకు పెంపుచేయాలని మరో 11 వ్యవసాయాభివృద్ధి శాఖలను నెలకొల్పాలని విశాఖపట్నం విజయవాడ తిరుపతి కర్నూలు-లో ప్రాంతీయ శాఖలలో రాష్ట్రంలో 4 వ అక్కౌంట్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది

అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీ పి గోటయ్య శ్రీ వి మాధవ రావు ఎన్నికయ్యారు

హీరో కృష్ణ
ప్రప్రథమంగా ఇంగ్లీషులో నిర్మించిన చిత్రము
చూచి ఆనందించండి!
హాలీవుడ్ చిత్రాల మించిన సస్పెన్స్.
త్రివర్ణ రంగుల చిత్రం
మీ అభిమాన తెలుగు తారలు నటించిన
ఇంగ్లీషు చిత్రము



SEE TODAY
WITH MORNING SHOW!
ది ట్రెజర్ హంట్
ఈస్ట్‌మన్ కలర్
AT SANGEET. VIZAG
KRISHNA PRESENTS
PADMALAYA INTERNATIONAL'S
THE TREASURE HUNT
EASTMANCOLOR BY GEVIN
PRODUCER:
G ADISESHAGIRI RAO
DIRECTOR
KS RDOSS
SREE FILMS
RELEASE

M P CO PVT LTD
శంఖు
మార్కు
లుంగీలు
చేతి రుమాళ్ళు
PALAYACAT COMPANY MADRAS
REGD TRADE MARK
నేటి కాలం బాలికలు & యువకులు మా లుంగీలనే ధరించుటకు యిష్టపడెదరు
ఉత్పత్తిదారులు:
మద్రాస్ పళయకాట్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ వీధి, మద్రాస్-600001
57, రంపీంద్ర సారణి, కలకత్తా- 700001
chari

తేలిక పోటీద్వారా బహుమతులు గెలవండి!

(ఎంట్రీ ఫీ లేదు)

మొదటిబహుమతి మోటార్ సైకిల్ లేక రిఫ్రిజిరేటర్ రెండు (8) జపాన్ రికార్డర్ లేక కెమేరా ఖరీదు రు 450/- మూడు : 50) రు 250/ చొప్పున నేషనల్ ట్రాన్సిస్టర్ 4 బాండ్స్ ఆల్ వరల్డ్ జపాన్ మోడల్ నాలుగు (200) మార్కొని ట్రాన్సిస్టర్ 3 బాండ్ జపాన్ ఆల్‌వరల్డ్ ఖరీదు రు 220-00

10			
15			
20	2°		
			25

ప్రశ్న : అన్ని ఖాళీ చదరములు 10 (పది)నుండి 2) (ఇరువది అయిదు) వరకు అంకెలు ఉపయోగించి మొత్తం అన్ని వైపులనుండి 70 (డెబ్బది) వచ్చునట్లు ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి పూర్తిచేయాలి ఎం టీఫీ లేదు

చివరి తేదీ 7-4-74 తెరచు తేదీ 8-4-74

సమూనాకొరకు 34 (ముప్పది నాలుగు) మొత్తంగల అంకెలతో పూరించినది ఈ క్రింద నీయబడినది

1	12	8	13
15	6	10	3
14	7	11	2
4	9	5	16

నిబంధనలు మీ సమాధానం తెల్ల కాగితంమీద ఇంగ్లీషు లేక హిందీలో పూర్తి చిరునామాతో పంపండి పోటీ స్పష్టంగా ఉండాలి కత్తిరింపులు కొట్టివేతలు అంగీకరించబడవు మేనేజిమెంటు నిర్ణయమే చివరిది కట్టుబడ్డమైనది.

బహుమతులు : ఒకటి : మా సీలువేసిన అన్సరుప్రకారం సరైన అంకెలతో ఉన్నవారికి ఇవ్వబడును రెండు 3 లైన్లు కరెక్టుకు మూడు : ఏ అంకెలైనా లేక కరెక్టు లైను నాలుగు లక్కీడ్రాలో వచ్చినవారు లేక మేనేజిమెంటు సరిపోతారని భావించినవారు 3 4 బహుమతులు పొందినవారు పోస్టేజీ, లైసెన్సు ఫీ ప్యాకింగ్ మొదలగువాటితో ట్రాన్సిస్టర్ ఖరీదులో సగం చెల్లించాలి ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి క్రాస్ పెన్ డెలివరీలో సమాధానం పంపుటకు 40 పైసలు పోస్టల్ స్టాంపులు పంపాలి మొదటి రెండవ బహుమతులు ఒకరికంటె ఎక్కువమందికి వచ్చిన ఖరీదును సమానంగా పంచబడును నగదు యివ్వబడదు నేడే ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి

Secretary (Contest) LUCKY AGENCIES,
10/84 Old Rajindar Nagar New Delhi-60